RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 18 అక్టోబర్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:117

## భూపరిపాలనలో మరో ముందడుగు

## ప్రతి మండలానికి లైసెన్స్‌డ్ సర్వేయర్లు

### 19న ముఖ్యమంత్రి గారి చేతులమీదుగా లైసెన్సుల పంపిణీ

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి- తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి మెరుగైన సేవలను అందించడానికి, రాష్ట్రంలో భూములకు సంబంధించిన అనేక పంచాయితీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఇందులో భాగంగా గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఇప్పటికే గ్రామపాలనాధికారులు ( జీపీవో)ను అందుబాటులోకి తీసుకురాగా తాజాగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సులభంగా భూ సేవలు అందేలా ప్రతి మండలానికి కనీసం 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.

ఈనెల 19వ తేదీన శిల్ప కళావేదికలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్సులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో భూమి సర్వే మ్యాప్ ను జత పరచడం తప్పనిసరి చేసిన నేపధ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం ఉన్న 350 మంది సర్వేయర్లు సరిపోరని, మరికొంత మంది సర్వేయర్లు అవసరమవుతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఒక వైపు లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం, మరోవైపు సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులు భర్తీచేయడం, ఇంకోవైపు భూముల సర్వేకు అవసరమైన అత్యాధునికి పరికరాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూశాఖ కార్యదర్శి డిఎస్ లోకేష్‌కుమార్, సర్వే విభాగం కమీషనర్ రాజీవ్ గాంధీ హనుమంత్ తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచన మేరకు అవసరమైన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావడానికి దరఖాస్తులను ఆహ్వానించగా పది వేల మంది దరఖాస్తు చేసుకోగా తొలివిడతలో ఏడు వేల మందికి శిక్షణ ఇచ్చామని ఇందులో 3465 మంది అర్హత సాధించారని తెలిపారు. భూ విస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు. రెండవ విడతలో మరో మూడు వేల మందికి ఆగస్టు 18వ తేదీ నుంచి శిక్షణను ప్రారంభించామని ఈనెల 26వ తేదీన జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని వీరి సేవలు కూడా డిసెంబర్ రెండవ వారం నాటికి అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సర్వే విభాగానికి అవినాభావ సంబంధం ఉంటుందని భూముల కొలతలు, రికార్డులు స్పష్టంగా ఉన్నప్పుడే వివాదాలు తగ్గుతాయని సర్వే వ్యవస్థ బలపడితేనే ప్రజలకు భద్రత, న్యాయం లభిస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా సర్వే విభాగం నిర్లక్ష్యానికి గురైందని, క్షేత్రస్థాయిలో సిబ్బంది లేకపోవడం వల్ల ప్రజలకు తగిన సేవలు అందలేదని గుర్తుచేశార ప్రతి రెవెన్యూ గ్రామంలో జీపీవోలు, ఇప్పుడు ప్రతి మండలంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లు - ఈ రెండు చర్యలతో ప్రజలకు అవసరమైన భూ సంబంధిత సేవలు అందేలా వ్యవస్థను పటిష్టం చేయడమే లక్ష్యమని మంత్రి గారు స్పష్టం చేశారు. భూమి రికార్డులు స్పష్టంగా ఉండేలా, ప్రజలకు ఇబ్బంది లేకుండా, అవినీతి లేని సేవలు అందించడమే తమ ప్రభుత్వ సంకల్పమని " మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## విద్యాశాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

### హాజరైన ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి, ఉన్నతాధికారులు.



2026 జూన్ లో అకడమిక్ ఇయర్ నుంచి అమలు జరిగేలా యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్లాలి.

సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పేదలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయండి.

తొలి దశలో ఔటర్ రింగురోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ పై దృష్టి సారించండి.

ప్రతీ ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలి

ప్లే గ్రౌండ్, అవసరమైన తరగతి గదులతోపాటు మంచి వాతావరణం ఉండేలా చూడాలి

ఇందుకు విద్యా శాఖ పరిధిలో ఉన్న స్థలాలను గుర్తించండి

సరైన సౌకర్యాలు లేని పాఠశాలలను దగ్గరలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలానికి తరలించండి

నర్సరీ నుంచి 4 వ తరగతి వరకు నూతన స్కూల్స్ ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలి

అక్కడ కార్పొరేట్ స్కూల్ స్థాయిలో అన్ని వసతులతో విద్యను అందించే ఏర్పాటు చేయండి

విద్యార్థులకు పాలు, బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయండి



## డ్రగ్స్ నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలి మంత్రి దామోదర్ రాజనర్సింహ

వార్తా 2 లో

## రేపటి బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోంది

### టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బంద్ లో పాల్గొనాలి

నేను కూడా బంద్ లో పాల్గొంటాను

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ కట్టుబడి ఉంది

బీసీ బిల్లును అడ్డుకునే వాళ్ళు కూడా బంద్ లో పాల్గొంటున్నారు

అయినా బ్లాడర్ పర్స్పెక్టివ్ లో ఆలోచించి బంద్ లో పాల్గొనాలని నిర్ణయం తీసుకున్నాం

బంద్ లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారు

42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అధికారంలో ఉన్నప్పటికీఉన్నతంగా ఆలోచించి బంద్ లో పాల్గొంటున్నాం

బీజేపీ ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరు

అసెంబ్లీ లో రెండు చట్టాలు చేశారు..కానీ పెండింగ్ లో పెట్టారు

రిజర్వేషన్ల పై వాదనలు హైకోర్టులో వినిపిస్తం

బంద్ ప్రజలను మేల్కొలపడానికి

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు




జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి) అక్టోబర్ 17 జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నేడు రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలో ఘనంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు..నవీన్ యాదవ్ తో పాటు మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు . సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షులు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ .. రహిమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్ రెడ్డి వాసు ఉన్నారు.

## భవిష్యత్తును మార్చేది సంస్కరణలే: సీఎం చంద్రబాబు

### సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ క్యాంపైన్ కాంపిటిషన్లో గెలుపొందిన విద్యార్థులను కలిసిన ముఖ్యమంత్రి

### విజేతలకు సర్టిఫికెట్లు అందచేసిన సీఎం

అమరావతి, అక్టోబర్ 17: భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా.. సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని



చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణం దిశగా యువతలో స్ఫూర్తిని నింపనున్న సర్దార్ @150 యూనిటీ మార్చ్: కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

వార్తా 2 లో



ప్రజాబలం

18 అక్టోబర్ 2025 శనివారం

# బంగారం ధరలకు కళ్లెమెప్పుడు

దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు.బంగారం ధర ప్రతిరోజు భారీగా పెరుగుతోంది. అడ్డు అదుపు లేకుండా పసిడి ధరలు పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో పరిస్థితులే కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఓవైపు భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసేందుకు జనాలు షాపులకు రావడం లేదు. మరోవైపు తయారీదారులకు కూడా భారీగా పెరిగిన పసిడి ధరలతో ఆభరణాలు తయారు చేయాలంటే కూడా 24 క్యారెట్ల గోల్డ్ బిస్కెట్లను కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు మార్కెట్లో ఆశించినంత సేల్స్ లేకపోవడంతో పసిడి వ్యాపారులు సైతం పెద్ద ఎత్తున నష్టపోతున్నారని చెప్పవచ్చు. పెరుగుతున్న ధరల వల్ల అటు కస్టమర్లు, అలాగే మరోవైపు బంగారు ఆభరణాల తయారీదారులు సైతం నష్టపోతున్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో పాటు, ముడి బంగారం ధర భారీగా పెరిగిపోవడం వల్ల అటు తయారీ దారులకు కూడా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది.

ఇదిలా ఉంటే అటు దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యం పెద్ద ఎత్తున దెబ్బతిన్నది అని చెప్పవచ్చు. ఫలితంగా ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లో తమ పెట్టుబడులను బంగారం వైపు తరలించడం ప్రారంభించారు. సాధారణంగా బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి సాధనంగా చెబుతుంటారు.అంతర్జాతీయ మార్కెట్లలో ఎప్పుడూ ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు తరలిస్తుంటారు. దీంతో పసిడి ఆభరణాల డిమాండ్ తో సంబంధం లేకుండా అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధర పెరగడం ప్రారంభించింది. చైనా సెంట్రల్ బ్యాంకు సైతం పెద్ద ఎత్తున ముడి బంగారం కొనుగోలు చేసిన నేపథ్యంలో బంగారం డిమాండ్ భారీగా పెరిగిపోయి ధరలు కూడా ఒక్కసారిగా ఆకాశాన్ని తాకడం ప్రారంభించాయి. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా బంగారం ధర ఒక ఔన్స్ 3000 డాలర్ల నుంచి 4000 డాలర్లకు ఈ ఏడా?ది పెరిగింది. ఫలితంగా బంగారం ధర దేశీయ మార్కెట్లలో ఏకంగా 24 క్యారెట్ల 10 గ్రాములకు గానూ 1.30 లక్షల రూపాయలకు తాకింది. డాలర్ విలువ పుంజుకోవడం ద్వారా బంగారం విలువ కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా డాలర్ విలువ పెరగడానికి ట్రంప్ సర్కార్ చర్యలు తీసుకున్నట్లయితే బంగారం ధర కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు పెంచినట్లయితే, అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల యీల్డ్స్ రాబడి పెరుగుతుంది అప్పుడు ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు నుంచి తరలించి అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల వైపు పెడతారు. ఫలితంగా బంగారం ధర తగ్గే అవకాశం ఉంటుంది.రాజకీయ అస్థిరత, వాణిజ్య వివాదాలు, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారు. ఈ స్థాయిలో పెరుగుతున్న గోల్డ్ త్వరలోనే పతనం కానుందని అంటున్నారు,ఈ సంవత్సరం బంగారం ధరలు భారీగా పెరిగాయి. వార్షిక ప్రాతిపదికన బంగారం ధర దాదాపు 61 శాతం పెరిగింది, ఇది షేర్లు, బాండ్లు, ఇతర పెట్టుబడి సాధనాలతో పోలిస్తే పెట్టుబడిదారులకు అత్యధిక రాబడిని అందించే ఎంపికగా నిరూపితమైంది. అయితే, రాబోయే రోజుల్లో ఈ పెరుగుదల కొనసాగుతుందా లేదా బంగారం ధరలు తగ్గుతాయా అనే ప్రశ్న ఇప్పుడు మార్కెట్లో తలెత్తుతోంది. బ్యాంక్ ప్రకారం, వచ్చే ఏడాది బంగారం ధరలు భారీగా పడిపోయే అవకాశం ఉంది. ఈ సంవత్సరం బంగారం రికార్డు స్థాయికి చేరుకోవడానికి ప్రధాన కారణాలు భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత, ఆర్థిక అనిశ్చితి, డాలర్ బలహీనత, జూ వడ్డీ రేట్లలో మార్పులుగా భావిస్తున్నారు. స్పాట్ గోల్డ్ ఇప్పటివరకు అత్యధికంగా ఔన్సుకు వి4,225.69కి చేరుకుంది, ఆ తర్వాత 0.4 శాతం పెరిగి వి4,224.79కి చేరుకుంది.ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి లేదా సంక్షోభం ఏర్పడినప్పుడల్లా, పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తిగా బంగారంలో పెట్టుబడులు పెంచుతారు. రాయిటర్స్ ద్వారా ఉటంకించిన నివేదిక ప్రకారం, ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధరలు ఔన్సుకు వి4,400 వరకు చేరుకోవచ్చు, అయితే 2026 జూన్ నాటికి ఇది వి4,600 చుట్టూ ఉండవచ్చు. అయితే, వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. రాజకీయ అస్థిరత, సుంకాల వివాదాలు, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత వంటి కారణాల వల్ల పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారం వైపు ఆకర్షితులవుతారు. 2026 మధ్య నాటికి వెండి ధరలు ఔన్సుకు వి57.50కి చేరుకోవచ్చని కూడా నివేదిక అంచనా వేసింది. అయితే, జూ ఫెడరల్ రిజర్వ్ కఠినంగా వ్యవహరిస్తే లేదా జూ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దానికంటే మెరుగ్గా రాణిస్తే, దీనికి వ్యతిరేక ప్రభావం ఉండవచ్చు. బంగారం ధరలు తగ్గుతాయి.

# 18న ఇచ్చిన తెలంగాణ బంధుకు జిల్లా కాంగ్రెస్ పక్షాన మద్దతు ఇస్తున్నాం

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్




**సిరిసిల్ల ప్రజాబలం ప్రతినిధి** సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ప్రభుత్వ విప్

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

బీసీ సంఘాల పెద్దలు 42 శాతం రిజర్వేషన్ రాజకీయంగా ఇవ్వాలని 18న ఇచ్చిన తెలంగాణ బంధుకు జిల్లా కాంగ్రెస్ పక్షాన మద్దతు ఇస్తున్నాం

కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాట కోసం బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ కోసం కృషి చేసినం

అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసుకుని కేంద్రానికి పంపడం జరిగింది

కాంగ్రెస్ కృత నిశ్చయంతో ముందుకు పోతున్న తరుణంలో హై కోర్ట్ స్టే రావడం జరిగింది

ప్రజలను మేల్కొలిపే విధంగా బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు సంఘీభావం తెలిపారు

బంద్ కు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందగా సహకరించాలి

కోర్టులో న్యాయపరంగా కొట్లాడుతాం న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుతున్నాం మాకు పూర్తి ఆశాభావం ఉంది

బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం వద్దకు బిల్లులు వెళితే 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు ఎందుకు ఒప్పించడం లేదు

బీసీలకు నోటి కాడికి వచ్చిన బుక్కను లాక్కోవద్దని బిజెపి నాయకులను కోరుతున్నా

రాజ్యాంగంలో 50 శాతం క్యాబ్ ఎక్కడా లేదు

కోర్టులో సవాలు చేసిన వారు జీఓ 9 జీవోను సవాల్ చేశారు కానీ చట్టాన్ని కాదు

బీసీ రిజర్వేషన్ల కోసం చిత్త శుద్ధి తో మేం ముందుకు పోతున్నాం బిజెపి నాయకులు కూడా ఆలోచన చేయాలి

18న జరిగే బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలి

# దేశ నిర్మాణం దిశగా యువతలో స్ఫూర్తిని నింపనున్న సర్దార్ @150 యూనిటీ మార్చ్: కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 17: సర్దార్ఏ150 యూనిటీ మార్చ్‌లో చురుకుగా పాలుపంచుకోవాల్సిందిగా యువతకు, విద్యార్థులకు, ప్రజా ప్రతినిధులకు, తెలంగాణ పౌరులకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఈ రోజు విజ్ఞప్తి చేశారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్ఏ150 యూనిటీ మార్చ్‌ను మేరా యువ భారత్ (MY Bharat) పోర్టల్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.

స్థానిక కవాడిగూడలోని సీజీఓ టవర్స్‌లో శుక్రవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి ప్రసంగించారు. నిస్వార్థ సేవ, ఏకత, దేశ నిర్మాణం వంటి ఆదర్శ భావనలకు సర్దార్ పటేల్ మార్గదర్శకత్వం వహించారనీ, ఈ భావనలకు ప్రతీకగా జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాల్లో యువత ముందువరుసలో నిలవాలనీ శ్రీ కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ విలీనం కావడంలో సర్దార్ పటేల్ చరిత్రాత్మకమైన పాత్రను పోషించారని శ్రీ కిషన్ రెడ్డి ముఖ్యంగా ప్రస్తావించారు. "ఆయన దార్శనికతతో, దృఢసంకల్పంతో పూనుకోకపోతే భారత్‌లో హైదరాబాద్ విలీనం సాధ్యమయ్యేదే కాదు" అని మంత్రి స్పష్టం చేశారు.

సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జీవితం, నాయకత్వం అందించిన స్ఫూర్తితో జాతీయ సమగ్రత, ఏకత, యువజన భాగస్వామ్యం వంటి ఆదర్శభావనలను ఒక ఉత్సవంగా జరుపుకొనే కార్యక్రమమే సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ అని మంత్రి అభివర్ణించారు.

ఎమ్ వై భారత్ తెలంగాణ స్టేట్ డైరెక్టర్ (ఇన్‌ఛార్జి) శ్రీ అన్షుమన్ ప్రసాద్ దాస్, ఎన్ఎస్-ఎస్ ప్రాంతీయ డైరెక్టర్ హైదరాబాద్ శ్రీ ఎం. రామకృష్ణ కూడా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

నేపథ్యం

సర్దార్ఏ150 యూనిటీ మార్చ్‌లో భాగంగా తెలంగాణ అంతటా యువతను భాగస్వాములను చేస్తూ రాబోయే రెండు నెలల్లో పాదయాత్రలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భారత్‌ను సమైక్యపరచడంలో సర్దార్ పటేల్ అందించిన సుదీర్ఘ వారసత్వాన్ని గౌరవించుకొంటూ, యువజనుల్లో ఏకత, దేశభక్తి, పౌర బాధ్యత భావనలను నింపాలన్నదే ఈ కార్యక్రమం సంకల్పంగా ఉంది.

దేశ నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేయాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత నుంచి ప్రేరణను పంది, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 'మై భారత్' సహకారంతో 'వికసిత్ భారత్ పాదయాత్రల'ను ఏర్పాటుచేస్తోంది. ఈ యాత్రలను దేశాభిమానాన్ని పెంచడానికీ, ఏకతను బలపరచడానికీ యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికీ దేశం నలుమూలలా నిర్వహిస్తున్నారు.

ఈ దార్శనికతలో ఓ విడదీయరాని భాగమే సర్దార్ఏ150 యూనిటీ మార్చ్‌లు. ఇవి 'ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్' ఆదర్శ భావనలను యువజనులు తమ దైనందిన జీవనంలో పాటించేలా వారిలో ప్రేరణను కలిగిస్తాయి.

ఈ ప్రచారోద్యమాన్ని డిజిటల్ మాధ్యమం ద్వారా ఈ నెల 6న మొదలుపెట్టారు. దీనిలో భాగంగా సామాజిక మాధ్యమాల్లో రీల్ పోటీలు, వ్యాస రచన పోటీలతో పాటు సర్దార్ఏ150 యువ నాయకుల కార్యక్రమం, 15 ఏళ్ల మొదలు 29 ఏళ్ల వయస్సు వారికి క్విజ్ పోటీ వంటి కార్యక్రమాలు ఉంటాయి.మొదటి దశలో ఈ నెల 31 నుంచి నవంబరు 25వ తేదీ వరకు జిల్లా స్థాయి పాదయాత్రలు చేపడుతారు. ప్రతిపార్లమెంటరీ నియోజకవర్గం లోనూ వరుసగా మూడు రోజుల పాటు వీటిని నిర్వహిస్తారు. దేశంలో అన్ని జిల్లాల్లో ప్రతి రోజూ 8 నుంచి 10 కి.మీ. మేర పాదయాత్ర ఉంటుంది.

# క్రిస్టియన్ మైనార్టీ లకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు





**సనత్ నగర్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్) అక్టోబర్ 17** క్రిస్టియన్ మైనార్టీ లకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ కమిటీ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో అనేక కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని చర్చిలు, గ్రేవ్ యార్డ్ ల అభివృద్ధి కి ఎంతో కృషి చేసిన విషయాన్ని వివరించారు. బోయగూడ గ్రేవ్ యార్డ్ అభివృద్ధికి 3 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే విడుదల చేరసినట్లు తెలిపారు. డివిజన్ ల వారిగా కమిటీలను ఏర్పాటు చేసుకోవడం వలన మరింత మేలు జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పనులపై శ్రద్ధ చూపడం లేదని, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నవంబర్ 2 వ తేదీన బోయగూడ గ్రేవ్ యార్డ్ లో నిర్వహించే ఆల్ సోల్స్ డే కు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఐక్యంగా ఉండాలని అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ప్రశాంత్, ప్రతినిధులు సురేష్ మనోహర్, సామ్యూల్, జయరాజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలి మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. తెలంగాణలో మత్తు పదార్థాల వ్యసనాన్ని పూర్తిగా అరికట్టాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యం ఉంటేనే ఈ లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనపై పోరులో పోలీసు, ఆరోగ్యశాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ మేరకు ఇరు డిపార్ట్‌మెంట్ల ఉన్నతాధికారులతో మంత్రి శుక్రవారం సెక్రటేరియట్‌లో సమీక్ష చేశారు. ఈ సమావేశంలో టీఏఎన్‌బీ (%ఉవశ్రీఖఅస్త్రుఖఞ ాాతీఖచ్తీుతీఏశీఅఎం దీబతీముబ%) డైరెక్టర్ సందీప్ శాండిల్య, హెల్త్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ నరేంద్ర కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, టీఏఎన్‌బీ ఎస్పీ రూపేశ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్, డాక్టర్ అనిత, న్యాయ శాఖ అడిషనల్ సెక్రటరీ సునీత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల గురించి సందీప్ శాండిల్య మంత్రికి వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటైన వారిని గుర్తించి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తున్నామని, ఆ తర్వాత వారిని డీఅడిక్షన్ సెంటర్లకు తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసలు అయినవారిని గుర్తించేందుకు ఆరోగ్యశాఖ సహకారం తీసుకుంటున్నామన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన లక్ష్యాన్ని చేరుకోవడం కేవలం ప్రభుత్వంతో సాధ్యం కాదు అని, సమాజంలోని అన్ని వర్గాలనూ ఈ పోరాటంలో భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు.పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు, టీచర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మత్తు పదార్థాలు తీసుకుంటున్న వారిలో వచ్చే బిహేవియరల్ చేంజెస్ గురించిన అవగాహన ప్రతి పేరెంట్‌కు, టీచర్‌కు ఉండాలన్నారు.ఈ విషయంలో విస్తృత ప్రచారం జరగాలని మంత్రి సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, స్కూళ్లు, కాలేజీలు, హాస్పిటళ్లలో రెగ్యులర్‌గా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు.క్షేత్రస్థాయి ఆరోగ్య కార్యకర్తల ద్వారా గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని హెల్త్ సెక్రటరీకి మంత్రి సూచించారు. అన్ని విద్యా సంస్థల్లో యాంటి నార్కొటిక్స్ వింగ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. డ్రగ్స్ వినియోగం నుంచి బయటపడేసేందుకు అవసరమైన డీ అడిక్షన్ సెంటర్లను బలోపేతం చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని టీచింగ్ హాస్పిటళ్లలో డీఅడిక్షన్ వార్డులు ఏర్పాటు చేశామని తెలిపారు.ఎర్రగడ్డలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ ప్రాంగణంలో అత్యాధునిక వసతులతో డీఅడిక్షన్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని, అలాగే అవసరాన్నిబట్టి మరిన్ని సెంటర్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

మత్తు పదార్థాలకు అలవాటైన పిల్లలను తల్లిదండ్రులే డీఅడిక్షన్ సెంటర్లకు తీసుకురావాలని మంత్రి కోరారు. పూర్తి ఉచితంగా వారికి కౌన్సెలింగ్, చికిత్స అందిస్తామని తెలిపారు.

పిల్లలకు మత్తు పదార్థాలకు అలవాటైనట్టు గుర్తించాక ఆలస్యం చేయొద్దని, ఆలస్యమయ్యేకొద్దీ వారి ఆరోగ్యం మరింత పాడయ్యే ప్రమాదం ఉంటుందన్నారు.

# ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్

విజయవాడ, అక్టోబరు 17,ఆంధ్రప్రదేశ్‌లో  నకిలీ మద్యం  విక్రయాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్'ను ప్రవేశపెట్టారు. ఈ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి .. అది  నిజమైనదా కాదా  తెలుసుకోవచ్చు. మద్యం షాపుల్లో  అమ్మే  ముందు బాటిళ్లను స్కాన్ చేయడం తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు  రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల్లో పారదర్శకత పెంచి, నకిలీ మద్యం మాఫియాను నిర్మూలిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్  ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ నిబంధనలు అక్టోబర్ 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తున్నారు.  కొత్త రూల్స్ ప్రకారం క్యూఆర్ కోడ్ స్కానింగ్ తప్పనిసరి చేశారు. ప్రతి మద్యం బాటిల్‌పై జియో-ట్యాగ్ చేసిన క్యూఆర్ కోడ్ ఉంటుంది. షాపుల్లో అమ్మే  ముందు ఈ కోడ్‌ను స్కాన్ చేయాలి. ఇది బాటిల్ డిస్ట్రిబ్యూషన్, తయారీ, డెస్టినేషన్ వివరాలు చూపిస్తుంది. జియో-ట్యాగింగ్ వల్ల బాటిళ్లు నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. బెల్టు  దుకాణాలకు మద్యం వెళ్లదు. వినియోగదారులు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవచ్చు. ఇది బాటిల్ ఆథెంటిక్ కాదా, మాన్యుఫాక్చర్ డేట్, ఎక్స్‌పైరీ, బ్యాచ్ నంబర్ వంటి వివరాలు చూపిస్తుంది. యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. మద్యం షాపుల లైసెన్స్ హోల్డర్లు స్కానింగ్ ప్రక్రియను అనుసరించకపోతే, లైసెన్స్ రద్దు, జరిమానాలు విధిస్తారు. ఇది రాష్ట్రంలోని 3,500కు పైగా మద్యం షాపులకు వర్తిస్తుంది. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను కూడా ఇంటిగ్రేట్ చేశారు. షాపుల్లో జఖఎ/ఖీఖీ కోడ్ ద్వారా పేమెంట్స్ చేయవచ్చు, కానీ ఇది క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో సంబంధం లేదు.  ఏపీలో ఇటీవల నకిలీ లిక్కర్ తయారు చేసే ముఠా పట్టుబడింది. అందుకే ఈ యాప్ సాయంతో నకిలీ లిక్కర్ అనేది లేకుండా చేయాలని నిర్ణయించారు.   ఈ నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లు ఏర్పాటు చేసింది. షాపుల్లో స్కానర్లు, ట్రైనింగ్ ఇస్తున్నారు. వినియోగదారులు యాప్ డౌన్‌లోడ్ చేసి, ఫీడ్‌బ్యాక్ ఇవ్వవచ్చు. ఇది బ్లాక్ మార్కెట్, బెల్ట్ షాపులను అరికట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందని అధికారులు తెలిపారు.

# ఇక రాఘవరెడ్డే...

ఒంగోలు, అక్టోబరు 17 ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మాగుంట కుటుంబానికి మంచి పట్టుంది. మాగుంట కుటుంబం నుంచి వరసగా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికవుతూ వస్తున్నారు. 2019 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయినప్పటికీ 2024 ఎన్నికల్లో తిరిగి పోటీ చేసి గెలుపొందారు. అయితే మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేసిన ప్రకటనతో ఆయన వారసుడిని ఒంగోలు ప్రజలు ఎంతమాత్రం ఆదరిస్తారన్నది ఇప్పుడు ప్రశ్న. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నియజకవర్గం నుంచి తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు.

తాను రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నానని, అందుకే రాఘవరెడ్డిని ఎన్నికల బరిలో నిలపాలని నిర్ణయించుకున్నట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం చరిత్ర చూస్తే టీడీపీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. మొత్తం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గానికి పద్దెనిమిదిసార్లు ఎన్నికలు జరిగితే ఇక్కడ తెలుగుదేశం పార్టీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. 1984లో టీడీపీ పార్టీ స్థాపించిన కొత్తలో బెజవాడ పాపిరెడ్డి ఇక్కడి నుంచి గెలుపొందారు. తర్వాత 1999 ఎన్నికల్లో టీడీపీ నుంచి కరణం బలరాం కృష్ణమూర్తి గెలిచారు. మూడో సారి 2024 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి గెలుపొందారు. అంటే టీడీపీ కంటే ఇక్కడ కాంగ్రెస్, వైసీపీలే ఎక్కువ సార్లు విజయం సాధించాయి. దీనికి కారణం కూడా లేకపోలేదు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో టీడీపీకి అవకాశం తక్కువ సార్లు దక్కింది. .. ఇక మాగుంట సుబ్బరామిరెడ్డి 1991లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలుపొందారు.

ఆయన హత్య జరిగిన తర్వాత మాగుంట సతీమణి పార్వతమ్మ 1996లో ఎంపీగా ఎన్నికయ్యారు. ఇక 1998, 2004, 2009లో వరసగా మాగుంట శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచారు. 2014లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2024 లో టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే వచ్చే ఎన్నికలలో మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించడంతో ఇప్పుడు వైసీపీ నుంచి తిరిగి వైవీ సుబ్బారెడ్డి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి వైవీని తట్టుకుని యువకుడు మాగుంట రాఘవరెడ్డి ఏమాత్రం నెగ్గుకొస్తారన్నది చూడాలి.

పుట్టిన రోజు రిటైర్మెంట్

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి వచ్చే ఎన్నికల నుంచి ఇక తాను పోటీ చేయనని ప్రకటించారు. ఒంగోలులో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో ఆయనీ ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల నుంచి తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. ఈ ఎన్నికల్లోనే రాఘవరెడ్డి పోటీ చేయాల్సి ఉన్నా.. చంద్రబాబు ఆదేశాలతో తానే పోటీ చేశానని మాగుంట చెబుతున్నారు.

మాగుంటకు ఇటీవల ఆరోగ్యం సరిగ్గా ఉండటం లేదు.గుండె ఆపరేషన్ కూడా చేయించుకున్నారు. అయితే ఆయన గత ఎన్నికల్లోనే పోటీ నుంచి వైదొలగాలనుకున్నారు. ఆయన కుమారుడ్ని లైన్ లోకి తీసుకు వచ్చారు. కానీ మాగుంట రాఘవరెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కాంలో జైలుకు పోవడంతో సీన్ రివర్స్ అయింది. అప్రూవర్ గా మారి ఎలాగోలా బెయిల్ తెచ్చుకున్నారు కానీ.. ఎన్నికల సమయంలో ఆ వివాదం ఇంకా లైవ్ లోనే ఉంది. పైగా వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారు.

అందుకే మాగుంటతోనే పోటీ చేయించారు.మాగుంట సుబ్బరామిరెడ్డి ఒకప్పుడు ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో కీలకంగా ఉండేవారు.

నక్సలైట్లు ఆయనను హత్య చేయడంతో మాగుంట శ్రీనివాసులరెడ్డి రాజకీయాల్లోకి రావాల్సి వచ్చింది. వివాద రహితుడిగా పేరున్న ఆయన వైసీపీలో ఎంపీగా ఉన్న సమయంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నారు.

# అనంతలో రేమండ్
# గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు

అనంతపురం, అక్టోబరు 17, ఏపీలో మరో ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులతో వచ్చింది.  రేమండ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో రెండు గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు స్థాపించనుంది. ఏరోస్పేస్ మరియు ఆటోమోటివ్ సెక్టార్లలో ఈ ప్రాజెక్టులు రూ.1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్నాయి. ఇవి 5,400 ఉద్యోగాలు సృష్టిస్తాయి,  రూ.695 కోట్ల ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందనున్నాయి. రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్, ఆటో కాంపోనెంట్లలో తన వ్యాపారాలను విస్తరిస్తోంది.   స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్  ఈ ప్రాజెక్టులకు ఇప్పటికే క్లియరెన్స్ ఇచ్చింది. మొత్తం రూ.943 కోట్ల పెట్టుబడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.695 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు ఇస్తుంది . ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ గుడిపల్లిలో, ఆటోమోటివ్ యూనిట్ టెకులోడు గ్రామంలో ఏర్పాటు కానున్నాయి  ఏఐ మైని ప్రెసిషన్ టెక్నాలజీ కింద రూ.430 కోట్ల పెట్టుబడితో స్థాపిస్తారు.  ఈ ప్రాజెక్టు 4,096 మందికి నేరుగా ఉద్యోగాలు కల్పిస్తుంది. ఏఐ మైని గ్లోబల్ ఏరోస్పేస్ కింద 47 ఎకరాల్లో రూ.510 కోట్ల పెట్టుబడితో నిర్మాణం జరుగుతుంది.  1,400 ఉద్యోగాలు సృష్టిస్తుంది.  ఈ ప్రాజెక్టులు రేమండ్ గ్రూప్‌ను హై-ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఆటో మరియు ఏరోస్పేస్ కాంపోనెంట్లలో మరింత బలోపేతం చేస్తాయి. 2023లో మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్‌లో మెజారిటీ స్టేక్ కొనుగోలు చేసి, రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్‌లోకి అడుగుపెట్టింది.  1973లో స్థాపించబడిన మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఆటోమోటివ్ మరియు ఇండస్ట్రియల్ కాంపోనెంట్ల మాన్యుఫాక్చరింగ్‌లో బలమైన వారసత్వం కలిగి ఉంది. 2004లో ఏరోస్పేస్‌లోకి అడుగుపెట్టి, గ్లోబల్ ఎయిర్‌క్రాఫ్ట్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్లకు మిషన్-క్రిటికల్ కాంపోనెంట్లు సరఫరా చేస్తోంది. ఏఐ మైని గ్లోబల్ ఏరోస్పేస్ లిమిటెడ్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, హై-కాంప్లెక్సిటీ కాంపోనెంట్లు తయారీలో గ్లోబల్ ౯ాఇఓఐ , టియర్-ఎ సప్లయర్లకు విశ్వసనీయ పేరు. ఈ ప్రాజెక్ట్‌కు అనంతపురం ఎంపిక కావడంలో కీలక పాత్ర పోషించింది ౦ఖ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు.  టెక్స్‌టైల్ రాజు రేమండ్, ఇప్పుడు అనంతపురం నుంచి ప్రపంచానికి హై-టెక్ భాగాలను పంపించబోతున్నది. ఇది కేవలం ఒక వెయ్యికోట్ల పెట్టుబడి కాదు?ఇది ౦ఖ భవిష్యత్తుపై, మౌలిక సదుపాయాలపై, యువతపై రేమండ్ నమ్మకం. సాంప్రదాయేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊపునిచ్చే శక్తి, మరియు అనంతపురాన్ని దేశంలోనే ఒక ఏరోస్పేస్-ఆటోమోటివ్ హబ్‌గా తీర్చిదిద్దే శక్తివంతమైన అడుగుగా భావిస్తున్నారు.

# రాధా... ఎందుకింత బాధ

విజయవాడ, అక్టోబరు 17  బెజవాడ నాయకుడు వంగవీటి రాధా రాజకీయంగా చాలా నష్టపోతున్నారు. ఇప్పటికే దశాబ్ద కాలం నుంచి ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వంగవీటి రాధాకు ఎందుకో రాజకీయ పదవి దక్కడం లేదు. వంగవీటి రంగా కుమారుడిగా బలమైన కాపు సామాజికవర్గం నేతగా వంగవీటి రాధాకు సాధారణంగా పదవి వెతుక్కుంటూ రావాల్సి ఉంది. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అలా జరగడం లేదు. అందుకు కారణం కులం కార్డు ఇప్పుడు డైవర్ట్ అయిపోయిందంటున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎంట్రీతో వంగవీటి రాధాను పెద్దగా పట్టించుకోవడం లేదని ఆయన వర్గం నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి.వంగవీటి రాధా ఇప్పటికే అన్ని పార్టీలూ మారారు. కాంగ్రెస్, ప్రజారాజ్యం, వైసీపీ, టీడీపీ ఇలా నాలుగు పార్టీలు మారిన వంగవీటి రాధాకు చివరకు పోటీ చేయడానికి కూడా స్థానం దక్కని పరిస్థితి నెలకొనడంతో ఆయన రంగా అనుచరుల్లో బాధ అంతా ఇంతా కాదు. వంగవీటి కుటుంబానికి ఇప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో ఒక పేరు ఉంది. రంగా పేరుతో పాటు ఆయన విగ్రహాలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. రంగాను పేదల దేవుడిగా భావిస్తారు. కేవలం కాపు సామాజికవర్గానికి మాత్రమే కాకుండా రంగాకు అన్ని కులాల నుంచి అభిమానులు ఇప్పటికీ ఉన్నారు. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అది రివర్స్ అయిందంటున్నారు. రాధా కూడా పెద్దగా రాజకీయాలను పట్టించుకోకుండా తిరుగుతుండటం అనుచరులను కొంత అయోమయానికి గురి చేస్తుంది.. ఇక ఇటీవల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వంగవీటి రాధాను పిలిపించుకుని మాట్లాడారు. దీంతో వంగవీటి రాధాకు కూడా పదవి రెడీ అయిందన్న ప్రచారం జరిగింది. ఆయనను అందుకే లోకేశ్ పిలిచి మరీ మాట్లాడారంటున్నారు. వంగవీటి రాధా హైదరాబాద్ లో ఉంటే అమరావతికి పిలిచి పదవిపై లోకేశ్ హామీ ఇచ్చినట్లు సమాచారం. గంట సేపు ఇద్దరి భేటీ కొనసాగింది. అయితే ఇటీవల వంగవీటి రాధా తన కుమార్తె వేడుకకు సందర్భంగా కొడాలి నాని, వల్లభనేని వంశీ హాజరు కావడంతో టీడీపీ సోషల్ మీడియాలో కొన్ని నెగిటివ్ కామెంట్స్ కనిపించాయి. అయినా వంగవీటి రాధాను టీడీపీ వదులుకోదని, ఆయనకు పదవి గ్యారంటీగా దక్కుతుందని అంటున్నారు. చూడాలి ఏం జరుగుతుందో?

# సింహపురిలో సైనికుల తగువలాటలు

నెల్లూరు, అక్టోబరు 17, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ ప్రభావం అంతంత మాత్రమే. 2024 ఎన్నికలకు ముందు అప్పటి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి జనసేనను వీడి వైసీపీలోకి వెళ్లడంతో అప్పటి నుంచి పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, సుజయ్ బాబు, నలిశెట్టి శ్రీధర్, వంటి నాయకులు తప్ప చెప్పుకోదగ్గ నాయకులెవరూ ఆ పార్టీలో లేకుండా పోయారు. దీంతో జనసేన పార్టీ ప్రభావం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పెద్దగా కనిపించేది కాదు. ఉన్న నాయకులే ఏదో ఒక కార్యక్రమంతో జనాల్లోకి వస్తూ పార్టీని ఎంతో కొంత బలోపేతం చేయాలని ప్రయత్నించే వారు. జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బలోపేతం దిశగా ముందుకెళ్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో జనసేన నేతల వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. జనసేన నేత, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌ను టార్గెట్ చేసుకొని పార్టీలో మొదటి నుంచి ఉన్న నియోజకవర్గ ఇంచార్జ్‌లందరూ తిరుగుబాటు ఎగుర వేశారు. అజయ్ కుమార్ యాంటీ వర్గం అంతా ఏకమై ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు.జిల్లాలో పార్టీని అజయ్ కుమార్ సర్వ నాశనం చేస్తున్నారని.. పార్టీని రోడ్డున పడేస్తున్నారని మండిపడుతున్నారు. తామందరం కష్టపడితే.. లాబీయింగ్ చేసి అజయ్ కుమార్ పదవి తెచ్చుకున్నారనేది ఆయన వ్యతిరేక వర్గం వాదన. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన నాయకులందరినీ పక్కన పెట్టేసి తన వర్గానికి చెందిన కొత్త వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని అజయ్ కుమార్ తీరును తప్పుబడుతున్నారు. అంతేకాక జనసేన నియోజకవర్గ ఇంచార్జిలకు పనులు చేయొద్దంటూ..మంత్రులకు, ఎమ్మెల్యేలకు అజయ్ కుమార్ సూచిస్తున్నారని ఆరోపిస్తున్నారు.పార్టీ అధికారంలోకి రావడానికి తామంతా కృషి చేస్తే.. తమ కష్టాన్ని అధిష్టానం దగ్గర తాకట్టు పెట్టి అజయ్ కుమార్ నామినేటెడ్ పదవి తెచ్చుకుని ఇలా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. జిల్లాలో పార్టీ కోసం ఏనాడూ పని చేయకుండా, ఇప్పుడు పదవితో నెల్లూరుకు వచ్చి పార్టీలో గ్రూపులు కట్టి, గందరగోళానికి దారితీస్తున్నాడని ఫైర్ అవుతున్నారు. ఎన్నికల సమయంలోనే వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న గూడూరు వెంకటేశ్వర్లు సైతం అజయ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారట. జిల్లాలో పార్టీని నాశనం చేస్తున్నారంటూ తీవ్ర విమర్శలు అప్ప ట్లో కలకలం రేపాయి. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అజయ్‌పై విమర్శలు వచ్చాయి.వేములపాటి అజయ్‌కుమార్ మొన్నటి వరకు కూడా రాజకీయాల్లో పెద్దగా పరిచయం లేని వ్యక్తి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నాగబాబులతో సన్నిహిత సంబంధాలున్న వ్యక్తి. ప్రభుత్వంలో జనసేన భాగమైనప్పటి నుంచి..నెల్లూరు జిల్లాలో అన్ని తానై వ్యవహరిస్తున్నారట. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనకు క్యాడర్ ఉంది. కోవూరు, వెంకటగిరి, ఆత్మకూరులో కూడా ఎంతో కొంత కార్యకర్తలు ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో అజయ్ కుమార్ మరొక వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.పవన్ కల్యాణ్, నాగబాబు దగ్గరికి ఎవరినీ పోనివ్వకుండా..అంతా తానే అన్నట్లు అజయ్ కుమార్ వ్యవహరిస్తున్నారట. ఇదే జనసేన పార్టీలో ముందు నుంచి పనిచేస్తున్న నేతలకు ఆగ్రహం తెప్పిస్తుందట. అజయ్ కుమార్‌ను కాదని ఎవరైనా పవన్ కల్యాణ్‌ను గానీ, నాదెండ్ల మనోహర్‌ను కానీ కలిస్తే వారిని దూరం పెట్టేలా వ్యవహరిస్తున్నారట.

అందుకే నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో..జనసేన నియోజకవర్గ ఇంచార్జ్‌లంతా ఒక్కతాటిపైకి వచ్చి దుమ్మెత్తిపోస్తున్నారట.కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో..అజయ్ కుమార్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ పార్టీ బలోపేతం చేయకుండా గ్రూప్‌లను ప్రోత్సహిస్తున్నారని మండిపడుతున్నారు.

పార్టీ బలోపేతానికి ఒక్క కార్యక్రమం కూడా ఆయన చేయడం లేదట.

సొంతంగా కార్యక్రమం చేసేవారిని సైతం అడ్డుకుని ఇబ్బంది పెడుతున్నారట. అజయ్ కుమార్ లాంటి వ్యక్తులు నెల్లూరు జనసేనలో ఉంటే పార్టీ ఎప్పటికీ బలోపేతం కాదని నేతలు అధి ష్టానానికి ఫిర్యాదు చేశారట.

సింహపురి జన సైనికుల వివాదంపై పవన్ కల్యాణ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్

విశాఖపట్టణం, అక్టోబరు 17  ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్ రావడం సంచలనంగా మారింది. ఇష్టం లేని వాళ్లు అదో నిరర్థక పెట్టుబడి అంటున్నారు. భారీ రాయితీలు ఇచ్చారని అంటున్నారు. ఎవరి వాదన వారు చెబుతున్నారు. కానీ ఆ పెట్టుబడి ఎంత ముఖ్యమైనదో.. ఇండస్ట్రీ గుర్తించింది. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను వారు చూస్తున్నారు. ఏపీలో వేగంగా సాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాలు, ఎకో సిస్టమ్ ఏర్పాటు వంటివి ముందు ముందు పెట్టుబడుల వెల్లువకు కారణం కాబోతున్నాయని ఇప్పటికే ఇండస్ట్రీ వర్గాల్లో స్పష్టత ఉంది.ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పారిశ్రామిక వర్గాలకు మొదటి చాయిస్ గా మారింది. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. నిజానికి ఏపీకి రావాల్సిన అవసరం ఏ పారిశ్రామిక సంస్థకూ లేదు. ఎందుకంటే ఏపీకి మూడు వైపులా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ఉన్నాయి. ఆ నగరాలు ఉన్న మూడురాష్ట్రాలు పారిశ్రామికంగా ఎంతో ముందు ఉన్నాయి. వాటి వైపు వెళ్లకుండా.. ఏపీకి పరిశ్రమల్ని తీసుకురాగలగడం చిన్న విషయం కాదు. కానీ పదహారు నెలల్లోనే అలాంటి సమస్యల్ని పరిష్కరించి ఏపీ పారిశ్రామిక వర్గాలను ఆకట్టుకుంటోంది.ఏపీతో చర్చలు జరిపేందుకు పెద్ద ఎత్తున పారిశ్రామికవర్గాలు ఆసక్తి చూపిస్తున్నాయి. గతంలో చర్చలు జరిపిన ఫాక్స్ కాన్ వంటి సంస్థలు ఇప్పుడు తమ పెట్టుబడుల ప్రణాళికల్ని వేగవంతం చేసేందుకు ముందుకు వస్తున్నాయి. గూగుల్ డేటా సెంటర్ కారణంగా అక్కడ తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు పెద్ద ఎత్తున ఇతర సంస్థలూ ముందుకు వస్తున్నాయి. కాగ్నిజెంట్ , యాక్సెంచర్ లాంటివే కాదు.. మధ్యస్థ ఐటీ కంపెనీలు కూడా పెద్ద ఎత్తున తమ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నాయి.విశాఖలో నవంబర్‌లో జరగనున్న పెట్టుబడుల సదస్సులో పాల్గొనే .. ప్రపంచప్రసిద్ధ పారిశ్రామిక వేత్తల సంఖ్య గూగుల్ పెట్టుబడి కారణంగా పెరిగే అవకాశం ఉంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఐఐ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సదస్సు రాష్ట్ర పెట్టుబడుల చరిత్రను తిరిగరాసే అవకాశం ఉంది. అందు కోసం చాలా కాలం నుంచే ప్రభుత్వం కసరత్తు చేస్తోందిఐదు సంవత్సరాల్లో ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా నారా లోకేష్ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ఎంవోయూలు చేసుకుని టైంపాస్ చేయాలని ఆయన అనుకోవడం లేదు. నేరుగా ఎగ్జిక్యూషన్ కే ప్రాధాన్యం ఇస్తున్నారు. పనులు ప్రారంభించేలా ఒప్పందాలు చేసుకుంటున్నారు. అందుకే.. పెట్టుబడులు గ్రౌండింగ్ కోసం ఎదురు చూడాల్సిన పనిలేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్ ఏపీని పెట్టుబడుల స్వర్గధామంగా మార్చనుంది.

# మాంస విక్రయాలకు కొత్త లైసెన్సింగ్ విధానం

ఏలూరు, అక్టోబరు 17ఏపీ ప్రభుత్వం  మరో కీలక నిర్ణయం తీసుకుంది. చికెన్ షాపులు, విక్రయాలకు సంబంధించిన అంశంపై ఒక నిర్ణయానికి వచ్చింది. చికెన్ విక్రయాల్లో అక్రమాలను అరికట్టేందుకు కొత్త లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ చికెన్ వ్యాపారంలో పారదర్శకతను పెంచేందుకు లైసెన్సింగ్ విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని ద్వారా ప్రతి చికెన్ దుకాణానికి లైసెన్స్ తప్పనిసరి. ఈ లైసెన్సు ద్వారా కోళ్ల సప్లై చైన్ ను పూర్తిగా పర్యవేక్షించవచ్చు. పౌల్ట్రీ ఫారాల నుంచి కోళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? షాపుల యజమానులు ఎవరికి అమ్ముతున్నారు? అనే విషయాలను ట్రాక్ చేసేలా పక్కా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ బోర్డు తీర్మానం చేసింది. ఈ సమాచారాన్ని పక్కాగా నమోదు చేస్తారు.ఆహార రంగంలో చికెన్ అమ్మకాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. అయితే చికెన్ విక్రయాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల విజయవాడలో పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో.. సంస్థ చైర్మన్ ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పశుసంవర్ధక శాఖ కీలక అధికారులు సైతం పాల్గొన్నారు. గతంలో జరిగిన మాంసం మాఫియా అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అందులో భాగంగా ప్రతి చికెన్ షాప్ కచ్చితంగా లైసెన్స్ తీసుకోవాల్సిందేనని తీర్మానించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మాంసం దుకాణాల క్రమబద్ధీకరణ పై దృష్టి సారించింది. మున్సిపాలిటీలో మాంసం దుకాణాలపై అకాస్మిక దాడులు చేసి అక్రమాలను అరికట్టాలని నిర్ణయించింది. హోటల్సు రెస్టారెంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన చికెన్ షాపుల నుంచే మాంసం కొనుగోలు చేసేలా ప్రోత్సహించనుంది ఏపీ ప్రభుత్వం.సాధారణంగా పౌల్ట్రీ లో కోళ్లు పెరిగేందుకు స్టెరాయిడ్లు ఎక్కువగా వాడుతారు. అలా వాడితేనే కోళ్ల ఎదుగుదల ఉంటుంది. వ్యాపారం లాభసాటిగా ఉంటుంది. అయితే ఇకనుంచి స్టెరాయిడ్లు వాడకుండా ప్రభుత్వం తనిఖీలు ముమ్మరం చేయనుంది. స్టెరాయిడ్లు వాడిన కోళ్ల మాంసం తింటున్న వారికి అనారోగ్య సమస్యలు కలుగుతున్నాయి. అందుకే వాటిని నియంత్రించాలని నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు చికెన్ షాపుల్లో వ్యర్థాలను చేపలకు ఆహారంగా వాడుతున్న మాఫియాను అరికట్టి.. ప్రజారోగ్యాన్ని ఇబ్బందిగా కలగకుండా వ్యర్థాలను సేకరించి సురక్షితంగా పారవేయాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు మాంస అభివృద్ధి సంస్థ ద్వారా మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఒక్కో మోడల్ దుకాణం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం విశేషం. మొత్తానికైతే చికెన్ దుకాణదారుడు కచ్చితంగా లైసెన్స్ తీసుకునేలా నిర్ణయం తీసుకోవడం మాత్రం ఆహ్వానించదగ్గ పరిణామం

## తెలంగాణ బంద్ లో కరీంనగర్ బీసీ కులస్తులంతా పాల్గొనాలి

### బీసీల ఉద్యమాలన్నింటికీ బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17** జమ్మికుంట పట్టణ సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ మాజీ ఎంపిటిసి తోట లక్ష్మణ్ లు మాట్లాడుతూ రేపు జరగబోయే బీసీ రిజర్వేషన్ తెలంగాణలో బిసి జేఏసీ ప్రకటనతో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయం అమలు కాకుండా జరుగుతున్న కుట్రలను నిరసనగా బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ బంద్ పాటించాలి అని అన్నారు.

మొత్తం రిజర్వేషన్లు 50% దాటవద్దు అనే కుంటి సాకుతో బీసీలకు అన్యాయం చేస్తున్నారు.

దేశంలో ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బీసీలు కూడా పేదరికంలో మగ్గుతున్నారు. సామాజిక వెనుకబాటుకు గురవుతున్నారు. అలాంటప్పుడు వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంలో తప్పు ఏమిటి? 10 శాతం జనాభా ఉన్న ఓసీలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించినప్పుడు అడ్డురాని 50% నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తుంది? మొత్తంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై జరిగే అన్ని పోరాటాలకు అన్ని కుల సంఘులు అండగా ఉంటాయి అని అన్నారు. 18 తారీకున జరిగే రాష్ట్ర బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కులాలు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద- సామాజిక సేవ కార్యకర్తలు, వివిధ సంఘాల్లో పనిచేస్తున్న నాయకులు ఈ బంద్ లో పాల్గొని బీసీ ఉద్యమాలకు అండగా నిలవాలని మనవి చేశారు. రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే బీసీ ఉద్యమాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఒక ప్రధాన పాత్ర పోషించబోతుందనే విషయాన్ని కూడా మీకు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పొనగంటి సంపత్. బొద్దుల రవీందర్. తోట లక్ష్మణ్. సైదాబాద్ మాజీ సర్పంచ్ రాజారాం మడిపల్లి మాజీ సర్పంచి పరశురాములు గౌడ్ యోబుసి కౌశిక్ . దయ్యాల శ్రీనివాస్.ఆకుల నారాయణ. పొనగంటి సందీప్. పొనగంటి శ్రీధర్. నీరటీ సతీష్. మొగిలి. పనికర్ రమేష్ పొనగంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## రాజన్న కోడెలు, రైతన్న చెంతకు.

### రాజన్న గోశాలలో రైతులకు ఉచిత కోడెల పంపిణీ.
### ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్,(ప్రజాబలం),** శుక్రవారం రోజున సుప్రసిద్ధ దేవాలయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లో గల రాజన్న గోశాలలో కోడెలను రైతులకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులమీదుగా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాజన్న ఆలయంలో స్వామివారికి కోడెను కట్టే సంస్కృతి ఒక్క వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో ఉంది అని తెలిపారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె ముక్కు చెల్లింపు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు ఉచిత కోడెలను పంపిణీ చేస్తున్న మని తెలిపారు. రైతులకు నేరుగా కోడెలను పంపిణీ చేయడం వల్ల వారికి ఇట్టి కోడెలు వ్యవసాయానికి ఉపయోగపడుతుంది అని తెలిపారు. కోడెలను పొందిన రైతులు చక్కగా చూసుకుంటూ సంరక్షించే బాధ్యత శ్రద్ధతో తీసుకోవాలని తెలిపారు. రైతులకు పంపిణీ చేసిన కోడెలను అప్పుడప్పుడు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. రాజన్న గోశాల నుండి కోడెలను పొందినవారు ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాలలో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 40 ఎకరాల విస్తీర్ణంలో అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. అట్టి గోశాల నిర్మాణ పనులు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. రాజన్నకు కోడె మొక్కులు చెల్లించేవారు పాలు మరిచిన తర్వాత కోడెలను ఆలయానికి అందజేయాలని తెలిపారు.



## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో, అఖిలపక్షం మద్దతులో నేడు జరిగే వేములవాడ బంద్ ను విజయవంతం చేయాలి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి బీసీలకు రాజ్యాంగ ఫలాలు, స్వాతంత్ర ఫలాలు సక్రమంగా అందడం లేదని, అమలు కావడం లేదని, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా, ఉద్యోగపరంగా అభివృద్ధి చెందడం లేదని గత కొన్ని దశాబ్దాల నుండి బీసీలు పోరాటాలు చేస్తుండగా, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే చేపట్టగా, తెలంగాణ రాష్ట్ర జనాభాలో బీసీలు 57.6 శాతం ఉన్నట్లు తేలడంతో, బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో అఖిలపక్షం ఏకగ్రీవంగా రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్ ఆమోదం కు, పార్లమెంట్లో ఆమోదం పొందుటకు షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చుటకుగాను పంపిన రెండు బిల్లులు పెండింగ్లో ఉండడం చాలా బాధాకరమని, పంచాయతీ రాజ్ చట్టం, పురపాలక చట్టాన్ని సవరిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, మరల అసెంబ్లీ తీర్మానంతో గవర్నర్ ఆమోదం కొరకు పంపిన ఆర్డినెన్సు పెండింగ్లో ఉండడంతో, సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్లు మించరాదన్న షరతులను, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో 9 ద్వారా సవరించి రిజర్వేషన్లను 42 శాతం కల్పిస్తూ ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని,శుక్రవారం రోజు మున్నూరు కాపు సంఘ భవనంలో జరిగిన బీసీ జేఏసీ మరియు అఖిలపక్ష నేతల సమావేశంలో బీసీ నేతలు పొలాస నరేందర్, బొజ్జ కనకయ్య, రాపల్లి శ్రీధర్, ఇప్ప పూల అజయ్, సిహెచ్ రామస్వామి గౌడ్, బత్తుల మహేందర్, చకినాల అమర్, తదితరుల ప్రసంగాలలో తెలిపారు. ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 పైన, ఎన్నికల నోటిఫికేషన్ పైన, బీసీ వ్యతిరేకులు పగతో, కుట్రలు పన్ని హైకోర్టులో, సుప్రీంకోర్టులో కేసులు వేయగా, కోర్టులు విచారణ జరిపి జీవో 9 పైన, ఎన్నికల నోటిఫికేషన్ పైన స్టే విధిస్తూ తీర్పునివ్వడాన్ని నిరసిస్తూ, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు అఖిలపక్ష మద్దతుతో శనివారం రోజు వేములవాడ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని, ఇట్టి బందులో బిసి, జేఏసీ, అఖిలపక్షం నేతలు, అన్ని వర్గాల వారు పాల్గొని శనివారం రోజు వేములవాడ బందును విజయవంతం చేయాలని నేతలు పిలుపునివ్వడం జరిగింది. శనివారం రోజు జరిగే బందుకు వ్యాపార వర్గాలు, విద్యాసంస్థలు, హోటల్ యజమానులు, సినిమా థియేటర్లో యజమానులు, చిరు వ్యాపారులు, ఇట్టి బందుకు సహకరించి, బందును విజయవంతం చేయాలని బీసీ నేతలు, అట్లపక్ష నేతలు వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామతీర్థపు రాజు, నిమ్మ శెట్టి విజయ్, నరాల శేఖర్, నీలం శేఖర్, వాసం మల్లేశం యాదవ్, ఇల్లందుల వెంకటేష్, నామాల పోశెట్టి, ఉయ్యాల భూమయ్య గౌడ్, పోలిశెట్టి శంకర్, చకినాల అంజయ్య, తూము రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన






**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17** కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం సిపిఆర్ పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్.వో డాక్టర్ చందు, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో చందు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉన్న అంటూ ధీమాగా ఉండకుండా వైద్యులు సూచించిన బీపీ, షుగర్ వంటి టాబ్లెట్ లు వేసుకునే వారు ప్రతి 15-30 రోజులకు ఒకసారి వైద్యునితో పరీక్షలకు నిర్వహించుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించబడుతాయని, విధిగా పరీక్షలు చేసుకొని, మందులు ఉపయోగించాలని వారు అన్నారు. సఫాయి కార్మికులు ప్రతి మున్సిపాలిటీకి సిపాయిగా పని చేస్తారని, ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కల్గి ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. కార్డియోపల్మనరీ రీసస్టిటేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స గుండెపోటు, అకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమం వైద్యుడు తులసీదాసు కార్మికులకు నిశితంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పంజాల ప్రతాప్ గౌడ్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, పారిశుధ్య జవాన్లు, కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాలపై బాలానగర్ పోలీసుల పర్యవేక్షణ - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు





**కూకట్పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 17:**దీపావళి పండుగ సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయనున్న బాణసంచా దుకాణాల (టపాకాయల షాపుల) ఏర్పాట్లను బాలానగర్ సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ వినోద్ కుమార్లతో కలిసి శుక్రవారం క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ప్రధాన రహదారిపై దుకాణాల ఏర్పాటుకు కేటాయించిన ప్రాంగణాన్ని వారు పరిశీలించారు.

ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసే వ్యాపారులు తప్పనిసరిగా స్థానిక పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. అనుమతి లేకుండా దుకాణాలు నెలకొల్పితే, పేలుడు పదార్థాల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

వ్యాపారులకు సీఐ సూచనలు:వ్యాపారులకు పలు సూచనలు చేస్తూ.. సీఐ నర్సింహా రాజు ఈ కింది నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు:స్థల ఎంపిక: దుకాణాలను ఖాళీ ప్రదేశాలు, కల్యాణ మండపాల్లో ఏర్పాటు చేసి, ఆ ప్రాంగణం యజమానుల నుండి నిరభ్యంతర పత్రం (ఎన్వోసీ) తప్పక పొందాలి.

దూరం నిబంధనలు: ప్రతి దుకాణానికి మధ్య కనీసం మూడు మీటర్ల దూరం, రెసిడెన్షియల్ ప్రాంతాలు/ఇళ్ల నిర్మాణాలు ఉన్నచోట 50 మీటర్ల దూరం ఉండేలా చూసుకోవాలి. క్లస్టర్ పరిమితి ఒక్కో ప్రాంతంలో (క్లస్టర్లో) 50 షాపులకు మించి ఏర్పాటు చేయకూడదు. రద్దీ ప్రాంతాల్లో నిషేధం రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో బాణసంచా షాపుల ఏర్పాటుకు అనుమతించబడదు.అగ్నిమాపక భద్రత తాత్కాలిక టపాకాయల దుకాణాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన జాగ్రతలు, భద్రతా ప్రమాణాలనుతప్పనిసరిగాపాటించాలి. తగిన అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి.అనుమతి ప్రక్రియ: షాపుల ఏర్పాటు కోసం దరఖాస్తు ఫారంలో పూర్తి వివరాలు నమోదు చేసి, సంబంధిత ఏసీపీ కార్యాలయంలో అందజేసి, అనుమతి పొందాలని సీఐ నర్సింహా రాజు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని, ప్రజల భద్రత దృష్ట్యా ఈ చర్యలు తప్పవని సీఐ నర్సింహా రాజు స్పష్టం చేశారు.

## ప్రజల అభిప్రాయాలతో ప్రజల అంగీకారంతో ఎంపిక అవుతుందంటే అది నిజమైనా ప్రజాస్వామ్యం,పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనం ముందుకు,పరదర్శకంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎంపిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్







**బెల్లంపల్లి నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 17 :** బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి పట్టణంలోని తిరుమల హిల్స్ ఆర్వి గార్డెన్ హాలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియల భాగంగా సంఘటన సృజన్ అభియన్,టీపీసీసీ ఆదేశాల మేరకు బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకట స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

పార్టీ సంస్థగత నిర్మాణానికి బలోపేతం చేయడమే లక్ష్యం ప్రతి గ్రామంలో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యొక్క ఉనికిని బలపరిచేందుకు బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం కార్యకర్తలను సమన్వయం చేయడం ప్రజలతో సన్నిహిత సంబంధాలు నెల కోల్పోవడం వంటి అంశాలపై చర్చ జరిగిందన్నారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీలను మరింత సమర్థవంతంగా బాధ్యతయుతంగా తీర్చిదిద్దడం కార్యకర్తలు సమన్వయం పెంచడం పార్టీ నిర్మాణానికి బలోపేతం చేయడం ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...

ప్రజల అభిప్రాయాలతో ప్రజల అంగీకారంతో ఎంపిక అవుతుందంటే అది నిజమైన ప్రజాస్వామ్యం ఈ సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,టీపీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పరదర్శకంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎంపిక చేయడం జరుగుతుంది అని అన్నారు. తరువాత టీపీసీసీ అబ్జర్వర్స్ సమక్షంలో దరఖాస్తు ఫారం ను విడుదల చేసి, ఏఐసీసీ,టిపిసిసి అబ్జర్లకు , అందజేశారు, అనంతరం జిల్లా స్థాయి నాయకులతో వ్యక్తిగతంగా సీక్రెట్ గా అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది, స్వీకరించిన అభిప్రాయాలను టీపీసీస్ కి సమర్పించనున్నారు.ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడవుల జ్యోతి లక్ష్మణ్, పిసిసి అబ్జర్వర్ డాక్టర్ పులి అనిల్ కుమార్,పిసిసి అబ్జర్వర్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,ఎమ్మెల్సీ దండే విటల్,మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్,మండలాల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,తాజా మాజీ ప్రజాప్రతి నిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరులతో ఎమ్మెల్యే సంపూర్ణంగా మాట్లాడకపోతే.?

## ఆఎమ్మెల్యే భవితవ్యం ఎలా ఉంటుంది.?

## సంపాదకులు పరకాల సమ్మయ్య గౌడ్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** లోని ఏ ఎమ్మెల్యే అయినా విలేకరులతో సంపూర్ణంగామాట్లాడకపోవడం వల్ల, ఆపార్టీకి, ప్రజలకు, ఆ నియోజకవర్గానికి అనేక విపరీత ప్రభావాలు కలిగిస్తోంది. విలేకరులు ప్రజల ముందు ప్రజాస్వామ్యం ప్రతిబింబం, ప్రజాసంబంధ మాధ్యమాలు కావాలి. ఒక ఎమ్మెల్యే విలేకరులను దూరంగా ఉంచితే, ప్రజల సమస్యలు, అభ్యర్థనలు సరిగ్గా వెలుగులోకి రాలేవు. ప్రభుత్వ పనులను సమర్థంగా ప్రజలకు తెలియజేయడం క్షీణిస్తుంది. దీనివల్ల ప్రభుత్వపై అవిశ్వాసం పెరిగి, ఆ ఎమ్మెల్యే పై ప్రజలకు నమ్మకము తగ్గిపోతుంది. విలేకరులకు, చెప్పిన వార్త స్వచ్ఛ,స్పష్ట సంభాషణ, సమయోచిత సమాచారం త్వరగా ప్రసారం చెయ్యడం ఎమ్మెల్యేల ప్రధాన బాధ్యతలలో ఒకటిగా ఉంటుంది. సంబంధాలు నిలబెట్టి,ప్రజల ఆత్మీయత పొందడమే రాజకీయ జీవితాన్ని పొడిగిస్తుంది. ఇలా చెయ్యకపోతే, అసమర్థత, అపరిపక్వత, ప్రజలపై నిర్లక్ష్యం వలన ఎన్నికల్లో వైఫల్యం, రాజకీయం పడి పోవడం సహజం. ప్రత్యేకించి ఈ కాలంలో మౌనం నెలకొల్పిన ఎమ్మెల్యేలు మీడియా దృష్టిలో శాసనంలో వెనకబడిపోవడం తప్పదనిపిస్తోంది. ప్రజా ప్రతినిధిగా విలేకరులముందు హాజరుకావడం, వారి ప్రశ్నలు స్వీకరించి, అవగాహన పెంపొందించడం ఒక ఎమ్మెల్యేకు రాజకీయ పాఠశాల. అందుకే ఈ సంప్రదాయాన్ని విస్మరించి విలేకరులతో, మాట్లాడకపోవడం భవిష్యత్తులో ఆ రాజకీయుని కోల్పోవడానికి కారణం కావచ్చు. ఒకవేళ విలేకరులతో సంపూర్ణంగా సంభాషించకపోతే, ప్రజల ముందుమాటున నిలబడటం కష్టం, మరియు పార్టీ కూడా దూరమవుతుంది. ఎమ్మెల్యేల రాజకీయ భవితవ్యం ఈ మౌనంతోనే చీలిపోవచ్చు.

మొత్తానికి, విలేకరులతో నైపుణ్యపూర్వక, సున్నితమైన సంబంధాలు లేకపోవడం ఎమ్మెల్యే రాజకీయ గమ్యం పై నెగటివ్ ప్రతికూలత కలిగించును. సమాజంలో స్పష్టమైన పరిచయం లేకపోవడం వల్ల ఆ రాజకీయుని పట్ల ఉదాసీనత పెరిగిపోతుంది. ఇలా ఉంటే, ప్రజల సానుకూల ఆదరణ, పార్టీ మద్దతు రెండూ కోల్పోవచ్చు, అందుకే విలేకరులతో స్వయంగా, సమగ్రంగా సంభాషించడం తప్పనిసరి....

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



**వేములవాడ (ప్రజాబలం దినపత్రిక) అక్టోబర్ 17**వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ముందస్తుగా దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుదేష్ కుమారి మాట్లాడుతూ దీపావళి పర్వదినం అనేది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని విద్యార్థిని విద్యార్థులు అలాగే వారి తల్లిదండ్రులు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం ముద్రకోల రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, డీన్ అంజయ్య, అరుణ్ కుమార్, ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు రజిత, యశస్విని, ప్రవళిక, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధీర్, తదితరులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రేపటి బీసి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాం: పర్వత సతీష్ కుమార్



**కూకట్పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 17:**తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు (బీసీ) చెందిన ప్రజలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు నిర్ణయానికి కట్టుబడి ఉందని, బిసి సంఘాల ఐక్య వేదిక(జేఏసి) బంద్ పిలుపుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. ఈ మేరకు ఆయన తెలంగాణలో అనగా 18/10/2025 నాడు నిర్వహించే బంద్ కు మద్దతు తెలుపుతూ ప్రజలు కూడా మద్దతు తెలుపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ అభ్యున్నతికి వెనుకబాటుకు గురైన వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తో పాటు అన్ని వర్గాలకు చెందిన వారు కృషి చేయాలని కోరారు. రిజర్వేషన్ల కల్పన విషయంలో కేంద్రం వద్దకు వెళ్లి రిజర్వేషన్లను సాధించాల్సిన అవసరం ఉందన్నారు కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు శేఖర్, రమేష్, కుమార్, రజక సంఘం నాయకులు పోచయ్య, వెంకటేష్, గౌడ సంఘం నాయకులు రవికుమార్ గౌడ్, సుభాష్ గౌడ్,ముదిరాజ్ సంఘం నాయకులు తలారి రాజు ముదిరాజ్ ప్రవీణ్ ముదిరాజ్ పలు బీసీ సంఘాల నాయకులు బీసీ బందుకు జగదీర్ గుట్టలో పిలుపునిచ్చారు.

# దొంగతనం కేసులో సంవత్సరం జైలు శిక్ష.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రూరల్ మండల పరిధిలో గత సంవత్సరం జరిగిన మూడు దొంగతనాలకు సంబంధించి దొంగ అయిన శివరాత్రి సంపత్ (36) అనే వ్యక్తికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ వేములవాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు ఇచ్చినట్లు వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు.

ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం చెక్కపల్లి గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం, వట్టెంలా గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం మరియు ఎల్లమ్మ దేవాలయాలలో జరిగిన దొంగతనాలకు సంబంధించి కేసులు నమోదు కాగా దర్యాప్తులో భాగంగా శివరాత్రి సంపత్ తండ్రి కొమురయ్య గ్రామం అంకుశాపూర్, హుస్నాబాద్ కి చెందిన వ్యక్తి ఇట్టి దొంగతనాలు చేసినాడు అని అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్సై మారుతి కోర్టు నందు చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. విక్రాంత్ ఇట్టి కేసు నందు సాక్షుల విచారణ చేపట్టి నిందితునికి శిక్ష పడేలా చేయడం జరిగింది. నిందితునికి ఒక సంవత్సరం రెండు నెలలు 17 రోజుల జైలు శిక్ష పడింది. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడడంలో సహకరించిన కోర్టు డ్యూటీ ఆఫీసర్ రమేష్ ను ఎస్సై వెంకట్రాజం అభినందించారు.

# నిప్పుకణికల్లాంటి అక్షరాలతో నిజాం వెన్నులో వణకుపుట్టించిన షహీద్ షోయబుల్లా ఖాన్

## టీజేయూ జిల్లా నాయకులు దానం మోహన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/అక్షరాన్ని అగ్నికణంలా మార్చి రజాకార్ల రాక్షసత్వంపై ఓ కలం వీరుడు కదమ్ తాల్ చేశాడు,నిప్పుకణికల్లాంటి అక్షరాలతో నిజాం వెన్నులో వణకుపుట్టించాడు.. ఆయనే షహీద్ షోయబుల్లా ఖాన్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయూ)ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో 105వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, అనంతరం టిజేయూ జిల్లా నాయకులు దానం మోహన్ మాట్లాడుతూ హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన తెలంగాణ నిప్పు రవ్వ షోయబుల్లా ఖాన్,1948 అగస్ట్ 22న కాసీం రజ్వీ గుండాలు షోయబుల్లాఖాన్ ను అంతం చేశాయి, వారి జయంతి సందర్భంగా ఆయన వీరోచిత పోరాటాన్ని తెలుసుకుని స్ఫూర్తి పొందుదాం నిరంకుశత్వానిదే నిర్బంధమయితే అక్షరమే ఆయుధమవుతుంది. కత్తుల కోలాటంపై కలం కన్నెర్ర చేస్తుంది. ఆ కలానికి షహీద్ షోయబుల్లాఖాన్ ఖలేజా తోడయితే పెత్తనాన్ని ధిక్కరించే స్వేచ్ఛాగీతం పురుడు పోసుకుంటుంది. పీడనను ఎదురించే బిగుసుకుంటాయి. ఒక్క సిరాచుక్కతో లక్షమెదళ్లలో తిరుగుబాటు బీజాలు మొలకెత్తుతాయి. షోయబ్ ఉల్లాఖాన్ 1920 అక్టోబరు 17న ఖమ్మం జిల్లా పిడికిళ్ల సుబ్రవేదులో జన్మించారు, మనం కూడా జనం కోసమే జర్నలిజం అనే నినాదంతో ప్రజలను పీడిస్తున్న ప్రభుత్వాల నుండి ప్రజలను కాపాడుటకై ప్రతి ఒక్క జర్నలిస్ట్ కంకణబద్ధులైన ఉండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో సదాశివపేట తహసిల్దార్ బాలరాజు,రాష్ట్ర కార్యదర్శి ఘనపురం దశరథ్, జిల్లా అధ్యక్షులు దేవరంపల్లి అశోక్, జిల్లా నాయకులు దానం మోహన్,సదాశివపేట నాయకులు జాకీర్ పాషా,చింత శ్రీనివాస్, బోయిని శేఖర్, రఘుపతి, వెంకట్, మన్సూర్ హైమద్ ,ఇబ్రహీం, ఉమర్ ఫరూక్,సంగమేశ్వర్, విజయ్ రావు, అంజయ్య,ప్రకాశం, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## తాడ్దాన్ పల్లి, సుల్తాన్పూర్ పాఠశాల ఆకస్మిక సందర్శన

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.

## జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం,విద్యార్థులకు నాణ్యమైన,రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండలం తాడ్దాన్ పల్లి, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ , కేంద్రాన్ని సుల్తాన్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు,ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి చదువు, ప్రతిభా స్థాయిని తెలుసుకున్నారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు,రోజూ విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పోషకాహార సమస్యల పరిష్కారం కోసం నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సుల్తాన్పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు,పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు,పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండలం తాడ్దాన్ పల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు ఇసుక కొరత రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం స్థాయిని బట్టి వెంట వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లు ఏఏదశలో ఉన్నాయనిఅధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్లాబ్ దశ వరకు పూర్తి అయినా ఇంటిని పరిశీలించారు,ఈ సందర్భంగా అధికారులకు, లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని, ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు, ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పాండు ,అధికారులు ,ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు విశ్లేషణాత్మకంగా చదివితేనే ఉన్నత శిఖరాలు చేరవచ్చు

## సివిల్ సర్వీసుల లక్ష్యంతో కృషి చేయాలని విద్యార్థులకు సూచనలు

## పి. ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/విద్యార్థులు విశ్లేషణాత్మకంగా, ఆలోచనాత్మకంగా చదువుకుంటేనే ఉన్నతమైన లక్ష్యాలను సాధించగలరని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం సుల్తాన్పూర్‌లోని జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు అందించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సివిల్ సర్వీస్ అనేది కేవలం పరీక్ష మాత్రమే కాదు, అది దేశ సేవకు దారి తీసే అవకాశమూ. అందుకే విద్యార్థులు ఈ పరీక్షలకు సన్నద్ధం కావడంలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన వంటి అంశాలను అలవాటు చేసుకోవాలి అని సూచించారు.విద్యార్థులకు యూపీఎస్సీ, సివిల్ సర్వీసుల పరీక్షా విధానం, పేపర్ నమూనా, సబ్జెక్టుల ఎంపిక, సమాధానాల రాయడం వంటి అంశాలపై విపులంగా వివరించారు. సాధారణ అవగాహనతో పాటు సమకాలీన అంశాలపై అవగాహన పెంపు అవసరమని చెప్పారు. విశ్లేషణాత్మక ఆలోచనతో చదివే విద్యార్థి ఎప్పుడూ ప్రశ్నించేవాడిగా, కొత్త దారులు అన్వేషించేవాడిగా ఉండాలి అని పేర్కొన్నారు,విద్యార్థులు కేవలం పరీక్షల కోసం కాకుండా ప్రతి సబ్జెక్టును లోతుగా, విశ్లేషణాత్మకంగా అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. లక్ష్య నిర్దేశం ఉన్నవారికి కష్టపడి చదవడమే విజయానికి మూలాధారం. మీరు ఏ రంగంలో ఉన్నా, సరైన ప్రణాళికతో, నిరంతర కృషితో ముందుకు సాగితే సివిల్ సర్వీసులు వంటి అత్యున్నత ఉద్యోగాలను సాధించడం సాధ్యమే అని అన్నారు,ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సహజంగా ఉండే విశ్లేషణాత్మకతను మరింత మెరుగుపరచుకుంటే, వారు యూపీఎస్సీ, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల్లో కూడా రాణించగలరని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు తమ మేధస్సును సృజనాత్మక దిశలో వినియోగించుకుంటే అనేక అవకాశాలు ఎదురవుతాయని వివరించారు. తన ప్రసంగంలో ఆమె గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న తేడాలు విద్యార్థుల లక్ష్యసాధనకు అడ్డంకిగా భావించవద్దని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ఈ కాలంలో ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు ఉన్నాయి. పట్టుదలతో, క్రమశిక్షణతో కృషి చేస్తే గ్రామీణ విద్యార్థులు కూడా ఉన్నతస్థాయికి చేరవచ్చు అని ఆమె ప్రోత్సహించారుకెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సివిల్ సర్వీసులు, యూపీఎస్సీ, గ్రూప్ పరీక్షల గురించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సవివరంగా సమాధానాలు ఇచ్చారు,ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పాండు , జేఎన్టీయూ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 21న బీజేపీ అభ్యర్థి నామినేషన్..
## పార్టీపై సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు నమ్మొద్దు

ఈ నెల 21న జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. బీజేపీపై మీడియా, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని ప్రజలను కోరారు. హైదరాబాద్లో బీజేపీ ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. దీనిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు, అభ్యర్థి దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. అనంతరం రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఎంఐఎం గూండాల అనుమతితో నగరంలో బతకాల్సిన పరిస్థితి రావొద్దంటే జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు.ఈ ఎన్నికల్లో కన్నీ ళ్లతో ఒకరు.. కట్టెలతో ఒకరు ప్రచారం చేస్తు న్నారని చెప్పారు. కన్నీళ్లకు కరిగినా.. కట్టెల కు భయపడినా భాగ్యనగరం భవిష్యత్ మూసీ లో కలవాల్సిన పరిస్థితి వస్తదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, తప్పు డు సర్వేలు వస్తున్నాయని, ఆ సర్వేలు ఎవరు చేశారు..ఏసీ రూంలలో కూర్చుని చేశారా? అని ప్రశ్నించారు. పార్టీల వద్ద జీతం తీసుకొని పనిచేసే వారు కూడా తమ రిక్వెస్ట్ను అప్పీల్గా స్వీకరించాలని కోరారు. తమ పార్టీని డ్యామేజ్ చేయాలనుకుని తప్పుడు వార్తలు, సర్వేలను గుర్తుపెట్టుకుంటామని స్పష్టం చేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా
## బాణాసంచా దుకాణాల నిర్వహణ

నూజివీడు పట్టణంలోని రెండు పెట్రోల్ బంకుల మధ్య బాణాసంచ దుకాణాలు ఏర్పాటుకు అధికారులు అనుమతి ఇవ్వడం వివాదాస్పదమయింది. నూజివీడు పట్టణంలో దీపావళికి బాణాసంచా దుకాణాలు ఏర్పాట్లకు సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే పట్టణంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాట్లకు తిరువూరు వెళ్లే రోడ్డులో రెండు పెట్రోల్ బంకుల మధ్యలో ఉన్న లారీ అసోసియేషన్ ఆఫీస్ లో పెట్టుకుంటామని నిర్వాహకులు తెలిపారు...ఈ విషయంపై గత పది సంవత్సరాల నుండి పట్టణంలోని ప్రజలు ట్రాఫిక్ సమస్య తోపాటు రెండు పెట్రోలు బంకల మధ్యలో ఏర్పాటు చేస్తే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని అనేక ఇబ్బందులు పడుతున్నారు...

ప్రతి సంవత్సరం నిర్వాహకులు ఇకనుండి ఇక్కడ పెట్టమని అధికారులకు తెలుపుతూ మభ్యపెడుతున్నారు. అధికారులు బదిలీలపై వెళ్లడంతో నిర్వాహకులు ఆటలు సాగుతున్నాయి. అంతేకాకుండా నిర్వాహకులు లారీ అసోసియేషన్ ప్రాంగణాల ఏర్పాటు చేయడానికి దుకాణదారుల మధ్య వేలంపాటలు నిర్వహిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు.

వసూళ్లు చేసిన డబ్బులను నిర్వహణకు అధికారులకు ఇవ్వవలసి ఉంటుందని బహిరంగంగానే తెలుపుతున్నారు.. దీంతో అధికారులు మామూలుగా తీసుకుంటూ దుకాణాల ఏర్పాటుకు పర్మిషన్లు ఇస్తున్నారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో పర్మినెంట్ షాపులు మూడు ఉండగా వాటిలో కొన్ని దుకాణాలకు పర్మిషన్ రెన్యువల్ చేసుకోవలసి ఉండగా ఇప్పటివరకు కొన్ని షాపులు రెన్యూవల్ చేసుకోలేదని తెలుస్తుంది..

పర్మనెంట్ షాపులలో ఉండాల్సిన దానికంటే అధిక మొత్తంలో బాణాసంచా నిలువ ఉంచినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో కాకుండా ఊరు బయట ఉన్న మార్కెట్ యార్డులో పెడితే ప్రభుత్వానికి ఆదాయం తో పాటు ప్రజలకు భద్రత ఉంటుందని స్థానికులు తెలుపుతున్నారు.

## అది మఠం భూమే..ప్రభుత్వానిది కాదు

తిరుపతి ప్రభుత్వ స్థలం ఆక్రమించి వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణంపై సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు చినెపల్లి కిరణ్ కుమార్ వివరణ ఇచ్చారు. ప్రస్తుతం వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంతం ప్రస్తుత ప్రభుత్వ భూమి గతంలో మఠం భూములు, ఈ ప్రాంతంలోనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలు చేపట్టారని అన్నారు. ఈ మఠం భూములలోనే ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని కిరణ్ గుర్తు చేశారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపట్టలేదు వెంకటేశ్వర స్వామి దయతోనే అలాగే భక్తులు మరియు దాతలు విరాళాలుగా ఇచ్చిన డబ్బుతోనే శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించామని మీడియాకు వివరించారు.శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం భక్తులు హిందూ సంఘాలు గత 5 రోజులుగా గుడి పై వస్తున్న తప్పుడు వార్తను ఖండిస్తూ వివరణ ఇవ్వడం జరిగింది. తిరుపతి కార్పొరేషన్ వేస్తున్న రోడ్ ను చూపిస్తూ గుడి ఆక్రమించినది అని రాయడం బాధాకరం, ఎమ్మార్వో ఆఫీస్ కు వచ్చే ప్రజలనుండి బలవంతంగా డొనేషన్ లు వసూలు చేస్తున్నారు అని అపవాదు వేశారు, ఇక్కడ ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఉన్న గుడి ఇది. ప్రభుత్వ ఉద్యోగులు కలిసి కట్టిన గుడి ఇది. భక్తులు స్వచ్ఛందంగా ఈ గుడికి కావలసిన సహాయం అందిస్తూ గుడి అభివృద్ధిలో పాలుపంచుకొన్నారు. ఈ గుడికి అధ్యక్షులు గా తిరుపతి అర్బన్ ఎమ్మార్వో ఉంటున్నారు. మఠం భూమిలో 60 సెంట్లు అనధికారికంగా కొన్న దీనిని పవన్ శ్యాం సుందర్ నాయుడు అనే వ్యక్తి స్వార్థంతో రాజకీయం చేస్తున్నాడు. వేంకటేశ్వర స్వామి గుడి తో రాజకీయం చెయ్యొద్దని కోరారు చీనేపల్లి కిరణ్ కుమార్.






## హనుమాన్ విగ్రహం ధ్వంసం


మేడ్చల్ జిల్లా కీసర సీఎస్ పరిధిలో రాంపల్లి వద్ద హనుమాన్ విగ్రహం ధ్వంసం చేశారు. గురువారం రాత్రి హనుమాన్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. హనుమాన్ విగ్రహం ఎడుమ చేయితో పాటు గదను ధ్వంసం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న కీసర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చుట్టుపక్కల సీసీ ఫుటేజీ పరిశీలిస్తున్నారు.

## డోర్నకల్- గద్వాల కొత్త రైల్వే లైన్ కు సర్వే పూర్తి.



వనపర్తి.. సికింద్రాబాద్ డివిజన్లోని డోర్నకల్ , హైదరాబాద్ డివిజన్ లోని శ్రీరామ్ నగర్ మధ్య కొత్త లైన్ కు సంబంధించిన సర్వే పూర్తయినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.దీని ద్వారా గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ సింగరేణి కాలరీస్ నుండి థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు ముడి పదార్థాల సరఫరాకు ఈ లైను ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.డోర్నకల్ స్టేషన్ సికింద్రాబాద్ విజయవాడ లైన్ మరియు మద్రిపేట్ దక్షిణ మధ్య రైల్వే లో సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, వనపర్తి, సికింద్రాబాద్, డోనా9 సమీపంలోని శ్రీరామ్నగర్ స్టేషన్ వరకు రైల్వే సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ రైలు మార్గం యొక్క సుమారు పొడవు 304 కిలోమీటర్లు ఉండబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ నిర్మాణం పూర్తి సమయం సుమారు ఐదు సంవత్సరాలు పట్టవచ్చునని ఆయన తెలిపారు.ఈ లైన్ ప్రాంతీయ ప్రాంతాలను చేస్తూ తెలంగాణలోని నైరుతి భాగాన్ని ఈశాన్య ప్రాంతాలను అనుసంధించడంతో తెలంగాణ ప్రాంతంలో సామాజిక ఆర్థిక అభివృద్ధిని కూడా మెరుగుపడుతుందన్నారుఈ లైన్ సింగరేణి కాలరీస్ ల నుండి కర్ణాటకలోని విద్యుత్ ప్లాంట్లకు, రాయచూర్ టిపిఎస్ ఎమ్మారైస్ టిపిఎస్ లకు మధ్య దూరాన్ని తగ్గిస్తుందన్నారు.వనపర్తి పట్టణ గుండా వెళ్లే ఈ రైలు మార్గం ద్వారా ఈ ప్రాంతం సైతం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## నాకు చాలా సంతోషంగా ఉంది
## కేంద్ర హోం మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ మావోయిస్టుల లొంగుబాటుపై హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులకు బలమైన స్థావరాలు ఛత్తీస్గ గఢ్, అబూజ్మడ్, ఉత్తర బస్తర్లు వారినుంచి విముక్తి పొందినట్లు ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దక్షిణ బస్తర్లోని మావోయిస్టుల జాడను భద్రతా బలగాలు త్వరలో పూర్తిగా నిర్మూలిస్తాయని చెప్పారు.

మా విధానం ఒక్కటే..మావోయిస్టుల లొంగుబాటు ను స్వాగతీస్తున్నాం. సాయుధ పోరాటం కొనసాగించే వారిని మా బలగాలు ఎదుర్కోంటాయి. నక్సలైట్లు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపునిస్తున్నానని అన్నారు. గత యేడది జనవరి నుంచి చత్తీస్ ఘఢ్ లో 2100 మంది మావోయిస్టులు లొంగిపోయారు. 1785 మంది అరెస్టు అయ్యారు. 477 మంది మృతి చెందారని అన్నారు.

## బస్తీలను బాగుపరిచింది కె.సి.ఆర్.
## ముస్లీం మైనారిటీలు బి.ఆర్.ఎస్ పక్షం.

### పిలిస్తే పలికిన నాయకుడు దివంగత మాగంటి.గోపీనాథ్.
### సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి .మాజీ మంత్రి



జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో మాగంటి.సునీత గెలుపు కోసం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు రహ్మత్ నగర్ డివిజన్ బూతు నం.156,157 విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజకవర్గాన్ని మాగంటి.గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని రోడ్లు,డ్రైనేజీలు,బస్తీ దవాఖానలు,బస్తీలలో నివసిస్తున్న పేద ప్రజలకు పట్టాలు ఇప్పించి ప్రజల గుండెల్లో నిలిచారని ప్రజలు నిండు మనసుతో సునితమ్మను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

ముస్లిం మైనారిటీ సోదరులకు కె.సి.ఆర్ డబల్ బెడ్ రూమ్స్,సాధిఖానాలు,షాది ముబారక్,విదేశ విద్య బరోసా,రంజాన్ తోఫా ఇచ్చారని మైనారిటీ వర్గాలంతా కె.సి.ఆర్ వైపు స్పష్టతతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంగా ఉన్నారని నిరంజన్ రెడ్డి అన్నారు.

చిరు వ్యాపారులను,మహిళలను మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కలసి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాగంటి సునితమ్మ ఉప ఎన్నికల్లో విజయ కేతనం ఎగరేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్,వెంకటేశ్వర రెడ్డి,నందిమల్ల.అశోక్,బోర్ల.భీమన్న,మధుసూదన్ రెడ్డి,దేవర్ల.నరసింహ, నవీన్ రెడ్డి,నాగమ్మ,చిట్యాల.రాము, జోహెబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి, నిరంజన్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,రెవెల్లి.శ్రీనివాస్ రెడ్డి,చెన్నారం.మధుసూదన్ రెడ్డి,లాలూ పాతపల్లి గోవిందు నాయుడు, స్థానిక నాయకులు ఉన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని
## ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పెషల్ బ్రాంచ్ ఎస్ బి, కార్యాలయం యొక్క నూతన భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఇంతకుముందు పోలీస్ కమిషనర్ నివాసం పైన ఉన్న స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని, పోలీస్ హెడ్ క్వార్టర్స్లోని అమరవీరుల స్మారక భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ. నూతన భవనం ద్వారా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పెషల్ బ్రాంచ్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, శాంతిభద్రతల పరిరక్షణకు వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.నూతన భవనంలోకి మారిన స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం సేవలను సీపీ అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి , విజయకుమార్, మాధవి, యాదగిరిస్వామి,వాసాల సతీష్ , శ్రీనివాస్ లతో పాటు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల పోస్టులు నియామకం
## తక్షణమే రద్దు చేయాలి.

అల్లూరి జిల్లా పాడేరు ఆశ కార్యకర్త పోస్టులు నియామకంలో తప్పుడు కమిటీ తీర్మానాలతో నియామకాలు జరిగింది. తక్షణమే రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఆశా కార్యకర్తల పోస్టుల నియామకంలో ఆయా పంచాయితీల పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, డాక్టర్లు కమిటీ తీర్మానాలను ఆమోదిస్తూ ఆశా కార్యకర్తల నియాకలు జరిగిందని, అది తప్పుడు కమిటీ తీర్మానాలని తక్షణమే రద్దు చేయాలి ఈరోజు గ్రీవెన్స్ లో ట్రైనింగ్ కలెక్టర్ గారికి వినతి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ చింతగరువు గ్రామానికి చెందిన ఒజొఒ ట్రైనింగ్ చేసిన వంతల సత్యవతికి ఆశ కార్యకర్త పోస్ట్ నియమించకుండా వేరే వాళ్ళకి నియమించారని, అదేవిధంగా జీకే వీధి మండలం సీలేరు గ్రామంలో నిబంధనాలకు వ్యతిరేకంగా బీసీ మహిళకు కమిటీ తీర్మానాలు ఇచ్చిందని,ఇంతకన్నా దుర్మార్గమైన చర్య ఇంకేం ఉండదని, అదేవిధంగా అనంతగిరి మండలం కరివేసి గ్రామంలో బోయిని గంగమ్మకు మరియు ఇంకో ఆమెకు ఊర్లోనే బ్రతకటం లేదని కమిటీ తీర్మానంతో వేరే వాళ్ళకి ఆశ పోస్టు నియమించారని, బోయిని గంగమ్మ అనే ఊరిలోనే బ్రతుకుతుండగా ఊర్లో బ్రతకటం లేదని తీర్మానం చేయటం చాలా దుర్మార్గమని, తప్పుడు కమిటీ తీర్మానాలతో ఆశ కార్యకర్తల పోస్టులు నియామకం జరిగిందని తక్షణమే విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకొని కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి వెంకట పడాల్, జె నాగేశ్వరరావు, కే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలలో పోషణ లోప నివారణకు పటిష్ట చర్యలు

## శుక్రవారం సభలో ప్రభుత్వ సేవల పర్యవేక్షణ

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ పిల్లలలో లోప పోషణ నివారణకు ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం, శుక్రవారం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభలో భాగంగా ప్రతి శుక్రవారం ప్రభుత్వ పాఠశాల, ఆరోగ్య కేంద్రం అంగన్వాడీ సేవలను పర్యవేక్షిస్తామని తెలిపారు. శుక్రవారం సభలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని అన్నారు. మహిళల్లో రక్తహీనతను గుర్తించి వారికి ఐరన్ మాత్రలు అందించడం, సరైన పోషకాహారం సూచించడం ద్వారా జిల్లాలో రక్తహీనత గుర్తించిన మహిళల్లో 35 శాతం వరకు సాధారణ స్థితికి చేరుకున్నారని తెలిపారు. శుక్రవారం సభలో ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవల గురించి తెలియజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీలో పిల్లల చదువుపైనే మాత్రమే కాకుండా వారి పోషణ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపుతారని అన్నారు. పిల్లల బరువు ఎత్తులను పర్యవేక్షిస్తూ, పోషణ లోపం లేకుండా చూస్తామని అన్నారు. అవసరమైన పిల్లలను ఎన్ఆర్సి సెంటర్ కు రిఫర్ చేసి సాధారణ బరువుకు తీసుకువస్తామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీల్లో విటమిన్ గార్డెన్ల ద్వారా కూరగాయల సేద్యం చేస్తూ వాటిని మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నామని అన్నారు. కిషోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణీలతోపాటు బాలింతలు కూడా ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా 45 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు అన్ని మందులు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ సరఫరాలో నాణ్యత ఉంటుందని అన్నారు.చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ. మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పోషణపై మాత్రమే శ్రద్ధ పెడుతూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. మహిళల సంక్షేమం, ఆరోగ్యం గురించి జిల్లా కలెక్టర్ ఆలోచించి శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జిల్లాలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు చేస్తోందనిఆర్థిక సాధికారత సాధిస్తేనే రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రం చెందుతుందన్న ముఖ్యమంత్రి సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళతామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గర్భిణీలకు సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల సాంప్రదాయ ఆటలు ఆడారు.ఈ కార్యక్రమంలో గంగాధర తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ రాము, సిడిపిఓ నర్సింగరాణి, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఐసీడిఎస్ సూపర్వైజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

## గవరపాలెం ఎస్ ఈ ఆఫీస్ వద్ద ధర్నా...

## ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ



అల్లూరి జిల్లా పాడేరు : ఈరోజు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అనకాపల్లి జిల్లా విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదురుగా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ స్ట్రగుల్ కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వేపాడ.నత్యనారాయణ,ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్, కార్యదర్శి ఆర్.సత్యారావు, మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరూ ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఒక్కటిగా నిలిచారని.విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలనేది చిరకాల కోరిక, న్యాయమైన డిమాండ్ దానికి ఉన్న అడ్డంకులు ఏమీ లేవని, కాంట్రాక్టర్లు రద్దుచేసి విద్యుత్ సంస్థ నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల సంస్థకు 192 కోట్లు మిగులుతాయి, వేతన వ్యత్యాసాలను సవరించవచ్చు, పీస్ రెట్ వర్కర్లకు కనీస వేతనం చెల్లించవచ్చు సంస్థకు కూడా ప్రయోజనమే .వాటికున్న అడ్డంకులు ఏమిటో ప్రభుత్వం, యాజమాన్యం చెప్పాలి. విద్యుత్ సంస్థలో 26 వేల మంది కాంటాక్ట్ , పీసి రేటు కార్మికులు ఉన్నారని వీరిని రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయడం లేదని తెలంగాణలో సంస్థలో విలీనం చేశారని మన రాష్ట్రంలో విలీనం చేయకపోవడం వలన ప్రతి ఏటా సంస్థ 200 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు దోచిపెడుతుందని, విద్యుత్ సంస్థలో ఒకే రకమైన పని చేస్తున్న వాళ్లకి జీతాల్లో చాలా వ్యత్యాసం ఉందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణలో భాగంగానే కార్మికుల పర్మినెంట్ చేయడం లేదని. పర్మినెంట్ కార్మికుల వేతన ఒప్పందం చేయాలని నాలుగు బియ్యాల నేటికీ చెల్లించలేదని ప్రమాదాల్లో అనేకమంది మరణిస్తున్నారని వీరికి కోటి రూపాయలు బీమా కల్పించాలని. సచివాలయం లైన్ మాన్ లగా ఉన్న జేఎల్ఎం టు లను సంస్థల విలీనం చేయాలని చేయకుండా జీతాలు విద్యుత్ సంస్థ నుండి చెల్లిస్తూ పని మండల అభివృద్ధి అధికారులు చెబుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని కావున జేఎల్ఎం అందర్నీ సంస్థల విలీనం చేసి ప్రమోషన్లు ఇవ్వాలని, సబ్ స్టేషన్ సిబ్బందికి డాక్టర్ కార్మికులకు నేరుగా ప్రభుత్వ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వంతో జరుగును చర్చలు విజయవంతం కాకపోతే భవిష్యత్ సమ్మెకు విద్యుత్ రంగా కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివి. శ్రీనివాసరావు, అర్ .శంకరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి శ్రీనివాసరావు, దార అప్పారావు, కే రవికుమార్ నర్సీపట్నం డివిజన అధ్యక్షులు నాగ అప్పారావు కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎన్ అవతారం, మురళి, శివకేశవ ,అశోక్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

## సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి

## పిజిఆర్ఎస్ కు 186 అర్జీలు

## ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీపూజ




అల్లూరి జిల్లా పాడేరు, అక్టోబర్ 17: సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 186 వినతులు వచ్చాయి. ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ , పాడేరు ఐ టి డి ఏ పి ఓ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత, గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ఓవవనిీబజీఏ.జీజూ.ఐనీల.తిని (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# భవిష్యత్తును మార్చేది సంస్కరణలే: సీఎం చంద్రబాబు

## సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ క్యాంపెన్ కాంపిటిషన్లో

## గెలుపొందిన విద్యార్థులను కలిసిన ముఖ్యమంత్రి

## విజేతలకు సర్టిఫికెట్లు అందచేసిన సీఎం



అమరావతి, అక్టోబర్ 17: భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా.. సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ కమేమొరేషన్ డే సందర్భంగారక్తదాన శిబిరం







**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, హైదరాబాద్, తన జర్నలిజం క్లబ్ 'జెనెసిస్' మరియు ఫోటోగ్రఫీ క్లబ్ 'ఆయనా' సంయుక్తంగా పోలీస్ కమేమొరేషన్ డే (Police Commemoration Day) సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది.

ఈ కార్యక్రమానికి మొకిల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వీరబాబు ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ రక్తదానం అనేది నిస్వార్థమైన మానవతా సేవ అని, ఇది నేరుగా ప్రాణాలను రక్షించడమే కాకుండా సమాజంలో మానవత్వాన్ని బలపరుస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా రక్తదానం కేవలం శస్త్రచికిత్స లేదా ప్రమాదాల సమయంలోనే కాకుండా థలసీమియా, క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పోలీస్ కమేమొరేషన్ డే సందర్భంగా ఇంత విలువైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఐసీఎఫ్ఏఐ లా స్కూల్‌ను ఆయన అభినందించారు. మొకిల సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ కోటేశ్వర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఇలాంటి మానవతా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమానికి ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ డైరెక్టర్ డాక్టర్ (ప్రొ.) రవి శేఖర్ రాజు, డీన్ డాక్టర్ ప్రతాప్ రెడ్డి, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.డి. అక్బర్ ఖాన్ మరియు అసిస్టెంట్ డీన్ (స్టూడెంట్ యాక్టివిటీస్) డాక్టర్ ఎ. అరుణ్ కుమార్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు.వారు విద్యార్థులు మరియు అధ్యాపకుల ఉత్సాహభరితమైన పాల్గొనడాన్ని ప్రశంసిస్తూ, రక్తదానం అనేది కరుణ, బాధ్యత, సామాజిక అవగాహన వంటి లక్షణాలను ప్రతిబింబిస్తుందని ు ఇవి భవిష్యత్ నాయకులు మరియు బాధ్యతగల పౌరులలో ఉండాల్సిన ముఖ్యమైన గుణాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని జర్నలిజం క్లబ్ (జెనెసిస్) ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ కాంపర్తి పవని మరియు ఫోటోగ్రఫీ క్లబ్ (ఆయనా) ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ కొండేరు రాకేష్ సమన్వయం చేశారు.విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని "ఒక పింట్ రక్తం మూడు ప్రాణాలను రక్షిస్తుంది" అనే సందేశాన్ని మరింత బలపరిచారు.

# ప్రాణరక్షణ నైపుణ్యాలను పౌరుల్లో పెంచడానికే

## సీపీఆర్ అవగాహన కార్యక్రమం: పీఐబీ ఏడీజీ శ్రీమతి శృతి పాటిల్

### దేశవ్యాప్త సీపీఆర్ అవగాహన సప్తాహంలో భాగంగా

### హైదరాబాద్‌లోని సీజీఓ టవర్స్‌లో సీపీఆర్ టెక్నిక్ మహా ప్రదర్శన




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, అక్టోబరు 17, 2025:సాటి మనుషుల ప్రాణాలను కాపాడే నైపుణ్యాల పట్ల పౌరుల్లో అవగాహనను పెంపొందించాలనే లక్ష్యంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) అవగాహన ప్రచార కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందని పీఐబీ హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ అన్నారు. సీపీఆర్ అవగాహన సప్తాహాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక కవాడిగూడ సీజీఓ టవర్స్‌లో ఓ మహా ప్రదర్శనను పీఐబీ ఏర్పాటు చేసింది. ఈ నెల 13నే సీపీఆర్ అవగాహన సప్తాహం దేశమంతటా ఆరంభమైంది.

గుండె కొట్టుకోవడం అకస్మాత్తుగా ఆగిపోయే స్థితిలోనూ మనిషికి ప్రాణాపాయం సంభవించకుండా నివారించడం సాధ్యమేనని ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన సెంట్ జాన్ అంబులెన్స్ (ఇండియా) తెలంగాణ స్టేట్ సెంటర్ డైరెక్టరు శ్రీ వి.వి.వి.ఎస్. మూర్తి స్పష్టం చేశారు. సీపీఆర్ చేయడాన్ని అందరూ నేర్చుకొనేలా దీనిని జాతీయ స్థాయిలో ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రాధాన్య కార్యక్రమంగా అమలు చేస్తూ, ప్రజల్లో స్పృహను పెంచుతున్నారని ఆయన తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమాన్ని సభికుల ఎదుట సెంట్ జాన్ అంబులెన్స్ (ఇండియా) తెలంగాణ స్టేట్ సెంటరుకు చెందిన వైద్యులు, నిపుణులు ప్రదర్శించారు. సభికులలో నుంచి కొందరిని ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొనాల్సిందని కోరి స్వయంగా అభ్యాసం చేసేటట్లు ప్రోత్సహించారు.

శిక్షణ పొందిన వ్యక్తులు సకాలంలో సీపీఆర్‌కు చొరవ తీసుకొని ముందడుగు వేసినందువల్ల కీలక స్థితుల్లో ఆపదకు లోనైన వ్యక్తిలో మళ్లీ చైతన్యం రాగలదని ఈ సదస్సులో చాటిచెప్పారు. ఈ ప్రయోగానికి ఉన్న ప్రాముఖ్యాన్ని పౌరులకు వివరించే ప్రయత్నం చేశారు.

అవగాహన కార్యక్రమంలో భాగంగా అధికారులకు, సిబ్బందికి మౌలిక సీపీఆర్ టెక్నిక్‌లపై వైద్య వృత్తినిపుణులు శిక్షణనిచ్చారు. సరి అయిన పద్ధతులను పాటించడం, ఎంత సేపట్లో ఏమేం మెలకువలను పాటించాలో ప్రత్యక్షంగా చేసి చూపెట్టారు. సీజీఓ టవర్స్‌లో దాదాపు 20 విభాగాల అధికారులు, సిబ్బంది ఈ లైవ్ డెమానిస్ట్రేషన్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అత్యవసర స్థితిలో ఎలా ప్రతిస్పందించాలో సభికుల దృష్టికి వైద్యులు, నిపుణులు తీసుకువచ్చారు.

# ఇన్సట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ శ్రీ శక్తి అంతర్జాతీయ చెఫ్స్ దినోత్సవాన్ని జరుపుకుంటుంది




ఇన్సట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ శ్రీ శక్తి (IHMSS), హైదరాబాద్, అంతర్జాతీయ చెఫ్స్ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది, పాకశాస్త్ర నైపుణ్యాన్ని గౌరవించింది. ఈ కార్యక్రమం ఆతిథ్య పరిశ్రమను రూపొందించడంలో మహిళా చెఫ్‌ల అమూల్యమైన సహకారాన్ని హైలైట్ చేసింది. ప్రముఖ హెూటళ్ల నుండి ప్రముఖ మహిళా చెఫ్‌లను వారి అత్యుత్తమ విజయాలు మరియు వంట కళకు అంకితభావం కోసం సత్కరించారు.

అతిథి చెఫ్‌లు యువ హాస్పిటాలిటీ విద్యార్థులతో సంభాషించారు, వారి స్ఫూర్తిదాయకమైన జీవిత ప్రయాణాలు, సవాళ్లు మరియు పరిశ్రమ నుండి అనుభవాలను పంచుకున్నారు. వారి కథలు ప్రేరణకు మూలంగా పనిచేశాయి, విద్యార్థులు వారి పాక వృత్తిలో రాణించడం మరియు సృజనాత్మకతను కొనసాగించడానికి ప్రోత్సహించాయి.ది అదర్‌సైడ్, దక్షిణ భారతదేశంలోని ఆహార మరియు పానీయాల పరిశ్రమలోని మహిళల కథలను ప్రదర్శించే ఒక డాక్యుమెంటరీ చిత్రం ప్రదర్శించబడింది.

## కరెంట్ పోల్ కు ఢీకొన్న కారు మంటల్లో దగ్ధం..ప్రయాణికులు సురక్షితం

పెద్దపల్లి రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం సమీపంలో రాజీవ్ రహదారిపై ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుండి మంచిర్యాలకు వెళ్తున్న కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. మంటల్లో కారు పూర్తిగా కాలిపోయింది. కారులో ఉన్న నలుగురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేసారు. పోలీసులు ఘటనపై ప్రమాదంపై విచారణ చేపట్టారు.

## శ్రీవారిని దర్శించుకున్న నారా రోహిత్

తిరుమల శ్రీవారిని అభిషేక సేవలో కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్న నటుడు నారా రోహిత్, తల్లి ఇంద్ర స్వామి వారి సేవలో పాల్గొన్నారు. దర్శనం రంగనాయక మండపంలో స్వామివారి తీర్థప్రసాదాలు అధికారులు అందించగా అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు...



గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:డి సి సి అబ్సర్వెర్గా నియమితులైనా శక్తి సినహా గోయల్ గారిని గాంధీభవన్ లో కలిసి డి సి సి గా ఎవరు ఉంటె బాగుంటది చేపడం జరిగింది పి చంద్ర మోహన్ యాదవ్ Contested carporator ముంద్రాయి శ్రీనివాస్ aspirant జంభాగ్ డివిజన్ అధ్యక్షుడు కొర్రి రాధా కృష్ణ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు

# పాలన గాడి తప్పింది. అరాచకత్వం పెరిగింది.

# క్యాబినెట్ మంత్రి కుటుంబ సభ్యులు తుపాకీ ముఖ్యమంత్రి ఇచ్చిండు అని చెబుతున్నారు.




**తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ**

నిన్న క్యాబినెట్ మీటింగ్ పెట్టుకున్నరు. ప్రజలకు సంబంధించిన అంశాల గురించి, ప్రజల సమస్యల గురించి మాట్లాడుతారు అనుకున్నం.

దసరాకు మొండి చేయి చూపారు, దీపావళి కానుకగా ప్రజలకు ఏదైనా తీపి వార్త చెబుతరేమో అనుకున్నం.

కానీ తీవ్ర నిరాశే మిగిలింది.

రైతులకు బోనస్ పేరిట ఇచ్చే 1300 కోట్ల బకాయిలైనా ఇస్తరేమో అనుకున్నం. మహిళలకు 2500 ఇచ్చే మహాలక్ష్మి పథకం ప్రారంభిస్తరేమో అనుకున్నం. పింఛన్లు అయినా పెంచుతరేమో అని అనుకున్నం.

కానీ జరిగింది ఏం లేదు, అందరికీ నిరాశే మిగిలింది.

ఏది లేదు, క్యాబినెట్ మీటింగ్ అని చెప్పి, మంత్రుల పంచాయతీ పెట్టుకున్నరు.

క్యాబినెట్ లో ఉన్న మంత్రులు ఒకటి కాదు, రెండు కాదు అరడజను వర్గాలుగా చీలిపోయారు. ఒకరంటే ఒకరికి పడుతలేదు.

సీఎం, మంత్రులు.. పాలన గాలికి వదిలి పర్సనల్ పంచాయతీలు పెట్టుకుంటున్నరు.

కమీషన్ల కోసం ఒకరు, కాంట్రాక్టుల కోసం ఒకరు, వాటాల కోసం ఒకరు, కబ్జాల కోసం, పోస్టింగుల కోసం

ఇది మంత్రుల క్యాబినెట్ లెక్క లేదు.. దండుపాళ్యం ముఠా లెక్క ఉంది.

ఇంకా చెప్పాలంటే అంతకంటే అధ్వాన్నం. ప్రతి దాంట్లో కొట్లాటలే.

ఆ మంత్రి ఈ మంత్రిని తిట్టుడు, ఈ మంత్రి ఆ మంత్రి తిట్టుడు ఇదే సరిపోయింది.

అతుకుల బొంతగా ఉన్న ప్రభుత్వంలో ఎప్పుడు ఏం జరుగుతదో అని స్వయంగా మంత్రులే భయపడుతున్నరు.

దీపం ఉండంగనే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో అధికారంలో ఉన్నపుడే అందినకాడికి దండుకోవాలని చూస్తున్నరు.

కేసీఆర్ గారు ఉద్యోగాల్లో 95శాతం లోకల్ రిజర్వేషన్ సాధించారు.

నీళ్లలో వాటా కోసం కొట్లాడారు. నిధుల వాటా కోసం కొట్లాడారు.

నేడు కమీషన్ల కోసం, కాంట్రాక్టుల కోసం, అక్రమ వసూళ్లలో వాటా కోసం మంత్రులు కొట్లాడుతున్నరు.

కాంట్రాక్టుల కోసం డిపార్టుమెంట్లే రద్దు చేస్తున్నారు.

పారిశ్రామిక వేత్తలను, రియల్ ఎస్టేట్ వ్యాపారులను, సినిమా హీరోలను, కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నరు.

కాంగ్రెస్ తప్పిదాల వల్ల టీఎస్ఐపాస్ వచ్చిన తర్వాత గత గత ఎనిమిది ఏండ్లలో అతి తక్కువ ఇండస్ట్రీస్, ఇన్వెస్ట్ మెంట్లు రేవంత్ రెడ్డి కాలంలో వచ్చింది.

2024-25లో కేవలం 2049 పరిశ్రమలు, 50వేల కోట్ల పెట్టుబడులు మాత్రమే వచ్చాయి.

ఎవర్ లోయేస్ట్ ఇన్వెస్ట్మెంట్ టీఎస్ఐపాస్ ఏర్పడ్డ తర్వాత.

ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ ఘన కార్యం.

బిఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్ఐపాస్ తెచ్చి అనుమతులు సులభతరం చేసాం.

పెట్టుబడులకు స్వర్గధామంగా రాష్ట్రాన్ని మార్చాం.

పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ వేసాం.

కానీ ఇప్పుడు వ్యాపారవేత్తలకు తుపాకులు పెడుతున్నరు.

రేవంత్ రెడ్డి గన్ కల్చర్ తెచ్చిండు

అక్రమ వసూల్లకు పాల్పడుతున్నారు.

టెక్ మహీంద్ర సీఈఓకు నాడు కేటీఆర్ గారు వర్షంలో గొడుగు పట్టి ఆహ్వానించారు.

పెట్టుబడులు రావాలని కృషి చేసింది బిఆర్ఎస్.

అందుకే రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు తగ్గిపోయాయి.

ఒక మంత్రి గారి కుమార్తెనే స్పష్టంగా చెబుతున్నారు.. ముఖ్యమంత్రి గారి సన్నిహితులే తుపాకీ పట్టి బెదిరించారు అని.

ముఖ్యమంత్రి జపాన్ నుంచి ఫైల్ ఆపించారు, ఇంకో మంత్రి టెండర్లు మాకు దక్కవద్దని హుకుం జారి చేసారు అని.

రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతున్నది.

ఇంత జరుగుతుంటే బిజేపీ ఎందుకు మౌనంగా ఉంది.

ముఖ్యమంత్రే తుపాకీ పంపారు అంటే ఎందుకు విచారణ జరపరు.

బిజేపీ, కాంగ్రెస్ జాయింట్ వెంచర్ ప్రభుత్వం కాకుంటే, మీది బడే భాయ్ చోటే బాయ్ సంబంధం లేదు అంటే.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సంజయ్ గారు స్పందించండి.

కేంద్ర ప్రభుత్వ సంస్థలతో విచారణ జరపండి.

లేదా ఇండిపెండెంట్ జుడిషియల్ కమిషన్ పెట్టి నిజానిజాలు బయటకు తీయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేదంటే మీ మధ్య అక్రమ సంబంధం ఉన్నట్లే..

ఈ పాటి దానికి డిసెంబర్ 1 నుంచి 9 వరకు విజయోత్సవాలు చేస్తరట.

ఎందుకు తుపాకీలు పెట్టి వసూళ్లు చేసామని, మంత్రులు మంత్రులు కొట్టుకుంటున్నందుకా?

దేని కోసం విజయోత్సవాలు?

23 నెలల పాలనలో ఏం చేసారు, ఏం సాధించారు?

ఒక్క ఇల్లు కట్టింది లేదు, ఒక్క ఇటుక పేర్చింది లేదు.

ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాకు నీళు ఇచ్చింది లేదు.

టిమ్స్ ఆసుపత్రులు పూర్తి చేసింది లేదు.

ఉన్న పథకాలను ఊడగొట్టారు.

ఫీజు రియింబర్స్ మెంట్ ఇవ్వలేదని జరపుతారా?

కేసీఆర్ కిట్ బంద్ చేసారని జరుపుతారా

గొర్రెల స్కీం బంద్ పెట్టినమని జరుపుతారా?

కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యిలా అద్భుతమైన రాష్ట్రాన్ని మీ చేతిలో పెడితే ఆగం చేసారు.

ఆరు గ్యారెంటీలకు దిక్కు లేదు, 420 హామీల అమలు ఊసు లేదు.

అయినా విజయోత్సవాలు చేస్తమని చెప్పుకోవడానికి సిగ్గు లేదు.

అసలు ఏం చేసావని విజయోత్సవాలు...

రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా?

కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకా?

రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకా?

రుణమాఫీ చారణ చేసి బారాణ మందిని మోసం చేసినందుకా?

అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసినందుకా?

1300 కోట్ల బోనస్ డబ్బులు ఇప్పటికీ రైతులకు చెల్లించినందుకా?

దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసినందుకా?

లగచర్ల, రాజోలి రైతుల చేతుల చేతులకు బీడీలు వేసినందుకా?

మొదటి ఏడాడిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని యువతను మోసం చేసినందుకా?

నిరుద్యోగ భృతి ఎగ్గొడుతున్నందుకా?

మహాలక్ష్మి పేరిట నెలకు 2500 ఇస్తానని, ఇప్పటికీ అమలు చేయనందుకా?

ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వనందుకా?

అవ్వాతాతలకు పించన్లు పెంచనందుకా?

హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినందుకా?

మూసీ సుందరీకరణ పేరుతో కమీషన్లు దండుకుంటున్నందుకా?

ఎందుకు విజయోత్సవాలు చేస్తా అంటున్నవు రేవంత్ రెడ్డి?

ఇంకెంత కాలం మోసం చేస్తారు, ఇంకెంత కాలం మభ్యపెడుతరు.

22 నెలల కాలంలో అన్ని వర్గాల ప్రజలను అరిగోస పెట్టినవు.

ఎందుకోసం ఉత్సవాలు జరుపుతావు.

కొత్తగా హ్యామ్ మోడల్ అంటున్నారు. ఏంటిది ఇది కమీషన్లు దండుకోవడమే లక్ష్యం.

ఇప్పటికే రేవంతు పాలనలో అప్పులు కుప్పగా అయ్యింది రాష్ట్రం.

సివిల్ సప్లైలో అప్పులు పేరుకుపోయినవి.

ట్రాన్స్ కో డిస్కంలు అప్పుల కుప్పలుగా మార్చారు.

ఎఫ్ఆర్బీఎం అప్పులు గత పదేళ్లలో ఎన్నడూ తేనంత అప్పులు తెచ్చారు.

కాంట్రాక్టర్లకు లబ్ధి కోసం, కమీషన్లు దండుకునేందుకు హ్యాం మోడళ్లు పిలిచారు.

10,547 కోట్లతో టెండర్లు పిలిచి, బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి కమీషన్లు దండుకునే ప్రయత్నం.

మా పాలనలో రోడ్లు వేయలేదా? బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ప్రతి గ్రామానికి రోడ్డు వేసింది. ప్రతి మండల కేంద్రంకు, జిల్లా హెడ్ క్వార్టర్లకు రోడ్లు వేసింది.

హ్యాం పేరిట రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేస్తున్నారు.

బ్యాంకుల్లో అప్పులు పుట్టకపోతే జీవో 53, 54 లతో కొత్త వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పెంచి ప్రజలపై భారం వేసిండు.

పేద, మధ్య తరగతి ప్రజలను దొంగ దెబ్బ కొట్టిండు రేవంత్ రెడ్డి

లైఫ్ టైం టాక్సులు, రిజిస్ట్రేషన్ చార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల రక్తం పీల్చుతున్నడు రేవంత్ రెడ్డి.

ఎందుకు ఇదంతా అంటే.. ఈ డబ్బులతో బ్యాంకులకు పైసలు కడుతం అని నమ్మిస్తున్నరు.

హ్యాం మోడల్ కోసం రుణాలు సేకరించేందుకు టాక్స్ లు పెంచిండు. కోసం టోల్ ద్వారా వసూలు చేయబోమని చెబుతూ మరోవైపు దొంగదారిలో ఈ పన్నులు పెంచిండు.

హ్యాం మోడల్ అనేది ఒక బోగస్. దాని పేరు చెప్పి కమీషన్లు దండుకోవడమే తప్ప ప్రభుత్వం చేస్తున్నదేం లేదు.

బిఆర్ఎస్ ప్రభుత్వం రాగానే హ్యాం మోడల్ పై విచారణ జరిపిస్తం, దోచుకున్న ప్రతి ఒక్కరిపై రికవరీ పెడుతం.

ఈరోజు రాష్ట్రంలో అందరూ బాధపడుతున్నారు.

దిగ్విజయంగా దూసుకుపోతున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేసింది.

ప్రజల సమస్యలు వదిలి మంత్రులే దంచుకుంటున్నారు.

మంత్రులు గొడవలు పెట్టుకుంటుంటే సీఎం చోద్యం చూస్తున్నడు.

పాలన గాడి తప్పింది. అరాచకత్వం పెరిగింది.

క్యాబినెట్ మంత్రి కుటుంబ సభ్యులు తుపాకీ ముఖ్యమంత్రి ఇచ్చిండు అని చెబుతున్నారు.

కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

దీనిపై లీగల్ గా ముందుకు వెళ్తాం. ఏ ఏజెన్సీలకు సంస్థలకు ఫిర్యాదు చేయాలన్న దానిపై ఆలోచిస్తున్నాం.

పెట్టుబడిదారులు, వ్యాపారస్తులు, సినిమా పెద్దలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అందరికి విజ్ఞప్తి చేస్తున్నాం.

మీరు భయపడవద్దు. మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది.

ఈ రాష్ట్రాన్ని సాధించినం. అద్భుతంగా అభివృద్ది చేసినం.

రాష్ట్ర ప్రభుత్వ అరాచకాలకు భయపడకండి.

తెలంగాణ భవన్ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయి.

ఎవరికి కష్టం వచ్చినా మీకు అండగా బిఆర్ఎస్ ఉంటుంది.

సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి. మిమ్మల్ని కాపాడుకుంటం. రాష్ట్రాన్ని కాపాడుకుంటం.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేడు జరిగే బిసి బందుకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు.

## పార్లమెంటులో చట్టం చేయకుండా చోద్యం చూస్తున్న బిజెపి వైఖరిని ఎండగడదాం. వేములవాడ సిపిఎం పార్టీ.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రధాన డిమాండ్ తో 18వ తేదీ శనివారం రోజున బీసీ సంఘాలు తలపెట్టిన బందుకు వేములవాడ డివిజన్ సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండించింది. వేములవాడ డివిజన్ సిపిఎం పార్టీ కార్యాలయంలో పత్రిక ముఖంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ కల్పించే విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఆరోపించారు. పార్లమెంటులో చట్టం చేయకుండా బిజెపి నాయకులు చోద్యం చూస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సిపిఎం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టం చేయాలని, ఆ చట్టాన్ని వెంటనే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ సంఘాలకు, అలాగే బిసి ప్రజలకు శనివారం రోజున తలపెట్టిన బందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. బీసీ ప్రజలంతా ఐక్యంగా ఉండి, బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండా మొండి వైఖరి అవలంబిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ తీరును ఎండగట్టాలని సిపిఎం పార్టీ పిలుపునిచ్చింది. ఈ బందు మద్దతు కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు ఎగమాటి ఎల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ముక్తి కాంతా అశోక్, గురజాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. శనివారం రోజు జరిగే బంధు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్ని బీసీ కుల సంఘాలను వేములవాడ డివిజన్ సిపిఎం పార్టీ తరఫున వారు విజ్ఞప్తి చేశారు.

## అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీలో జాప్యం

హైదరాబాద్, అక్టోబర్ 17 ;అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీలో కాంగ్రెస్ సర్కారు తీవ్ర జాప్యం చేస్తున్నది. అయితే కమిషన్ల వాటా తేలకపోవడంతోనే జాప్యం జరుగుతున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్ల కోసం గత జూన్ 12న టీటీఎస్సీ(తెలంగాణ టెక్నికల్ సర్వీస్ సెంటర్) ద్వారా టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా 38,117 స్మార్ట్‌ఫోన్లు సమకూర్చుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు జూన్ 23లోగా దరఖాస్తు చేసుకోవాలని సెల్‌ఫోన్ల కంపెనీలకు సూచించినప్పటికీ అంతకుముందే ఓ కంపెనీకి చెందిన మోడల్‌ను ఖరారు చేసింది. ప్రీబిడ్ మీటింగ్ నిర్వహించకుండా టెండర్ ప్రక్రియ ముగియకముందే ఎంపిక చేయడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. మధ్యవర్తిత్వం వహించిన అధికార పార్టీ నేతల ఒత్తిడికి తలొగ్గి అధికారులు తమకు నచ్చిన ఒక కంపెనీకి అనుగుణంగా టెండర్ మార్గదర్శకాలు రూపొందించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో కొన్ని నెలల పాటు టెండర్లను పక్కనబెట్టింది. ఈ వ్యవహారం సద్దుమణగడం తో ఇటీవలే గుట్టుచప్పుడు కాకుండా ఆ కంపెనీకే కాంట్రాక్ట్ కట్టబెట్టినట్లు తెలుస్తున్నది. కంపెనీ బాధ్యులు కమిషన్లు ముట్టజెప్పకపోవడం వల్లే పంపిణీ ఆలస్యమవుతున్నట్లు సంబంధిత శాఖ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతున్నది.

# రాంపల్లి శ్రీ హనుమాన్ విగ్రహం ధ్వంసం నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు డిమాండ్



**హైదరాబాద్ అక్టోబర్ 17 ప్రజాబలం ప్రతినిధి:** రాంపల్లి రామాలయం ముందు శ్రీ హనుమాన్ విగ్రహం ధ్వంసం చేయబడిన ఘటనపై బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికులతో కలిసి రామాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితిని స్థానికులను అడిగి తెలుసుకు న్నారు. పరిస్థితిని పరిశీలించిన ఆయన, ఇది కేవలం విగ్రహం దాడి కాకుండా హిందువులపై దాడి అని పేర్కొన్నారు. గతంలో ముత్యాలమ్మ, గణేష్, నవగ్రహ, భూలక్ష్మి, మాతాజీ ఆలయాలపై జరిగిన అనేక దాడులను గుర్తు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే పోలీసులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. హిందువుల ఆరాధ్య దేవుడు, ధైర్యాన్ని ప్రసాదించే ఆంజనేయ స్వామి విగ్రహంపై దాడి ప్రతి హిందువుపై దాడిగా పరిగణిస్తున్నాం.గతంలో ముత్యాలమ్మ ఆలయం, గణేష్ విగ్రహాలు, శంషాబాద్‌లోని నవగ్రహ ఆలయం, రక్షాపురంలోని భూలక్ష్మి ఆలయం, శివాజీ నగర్‌లోని మాతాజీ ఆలయం వంటి అనేక దేవాలయాలపై దుండగులు దాడులకు పాల్పడ్డారు. ఈ కేసులలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న వారిని గుర్తించి, వారిపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలి.బిజెపి ఈ ఘటనను

# బిసి ల బందుకు తెలంగాణ రాష్ట్రీయ జనతాదళ్ సంపూర్ణ మద్దతు

## తెలంగాణ రాష్ట్రీయ జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షులు శోభ యాదవ్



**హైదరాబాద్ అక్టోబర్ 17 ప్రజాబలం ప్రతినిధి:** చట్ట సబల్లో బిసిలకు 42% రిజర్వేషన్ లు కల్పించాలని, వీటిపై రాష్ట్ర హైకోర్ట్ ఇచ్చిన స్టే కు వ్యతిరేకంగా బిసి సంఘాల జేఏసి అక్టోబర్ 18న ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు తెలంగాణ రాష్ట్రీయ జనతాదళ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శోభ యాదవ్ తెలిపారు. అక్టోబర్ 18న జరుగబోయే రాష్ట్రవ్యాప్త బంద్‌కు బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని శోభ యాదవ్ పిలుపు నిచ్చారు.ఈ బంద్ బీసీ సమాజ హక్కుల కోసం, సమాన అవకాశాల కోసం, మరియు 42% రిజర్వేషన్ సాధన కోసం జరుగుతోంది.ఈ బంద్ విజయవంతం కావడానికి అన్ని వర్గాల ప్రజలు, అన్ని కుల సంఘాల ప్రతినిధులు, ఎంప్లాయిస్ యూనియన్లు, కార్మిక సంఘాలు, యువజనులు మరియు మహిళలు ఐక్యంగా ముందుకు రావాలన్నారు.మన హక్కుల కోసం జరిగే ఈ ఉద్యమం సామాజిక న్యాయం, సమానత్వం, మరియు బీసీ సశక్తీకరణకు ఒక చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుంది. 42% రిజర్వేషన్ %-% మన హక్కు, మన గౌరవం! అన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ లో బి.కళ్యాణ్ గౌడ్ కు డాక్టరేట్





**హైద్రాబాద్ అక్టోబర్ 17ప్రజాబలం ప్రతినిధి:** వివిధ రంగాలలో సేవలందించిన నిస్నాతులైన వారికి వెల్ ఎడ్యుకేషన్ ఆండ్ పీస్ కౌన్సిల్ అవార్డుల ప్రధానం చేసింది. సోమవారం న్యూడిల్లిలోని కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ లో నూతన మెలుకువలతో అందించిన సేవలకు గాను తెలంగాణ కు చెందిన బి.కళ్యాణ్ గౌడ్ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్ గౌడ్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ లో డాక్టరేట్ అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు.దీనితో నాపై మరింత భాద్యత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో సోషల్ వర్కర్ కాశమొల్ల క్రిష్ణ, డా:జి.సాయి యాదవ్ ఉన్నారు.

# 18న రాష్ట్రవ్యాప్త బీసీ బందును జయప్రదం చేద్దాం

## జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ పిలుపు



**జోగులాంబ గద్వాల అక్టోబర్ 17 ప్రజాబలం ప్రతినిధి:** రాజ్యసభ సభ్యులు .బీసీ సంఘాలు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు బీసీ సంఘాల అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని హైకోర్ట్ స్టే ని వ్యతిరేకిస్తూ ఈ నెల 18 జరిపే రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ పిలుపు నిచ్చారు.అలాగే కేంద్ర ప్రభుత్వం మాత్రం 42% బిసి రిజర్వేషన్ పైన ఆమోదం తెలపకుండా బీసీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్ కలిపించాకపోతే పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చ రించారు. ఈ సందర్భంగా ఈనెల 18న తెలంగాణ బందుకు పిలుపునిస్తున్నట్టు బీసీ సంఘాలు, అఖిలపక్ష నాయకులు తెలియజేశారు. కావున 18న జరిగే రాష్ట్రవ్యాప్త బీసీ బందు లో అన్ని బీసీ సంఘాలు కుల సంఘాలు అఖిలపక్ష నాయకులు వ్యాపారులు జిల్లా ప్రజలు బిసి బందుకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. బీసీ సంఘాలు నాయకులు పెద్ద ఎత్తున బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని తట్టి మహేష్ పిలుపు నిచ్చారు

# యాంటీ డ్రగ్స్ ఫోరం కన్వీనర్ గా మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17:** నాచారంలో జేఏసీల ఆధ్వర్యంలో మరో కొత్త జేఏసీ ఆవిర్భవించింది. యువత ను మత్తు పదార్థాల నుండి రక్షించాలని ఉద్దేశం తో యాంటీ డ్రగ్స్ ఫోరం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ ఫోరం జేఏసీ కన్వీనర్‌గా మామిడాల సంతోష్ రెడ్డి ని జేఏసీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంతోష్ రెడ్డి భారత నేవీలో పనిచేసిన అనుభవం కలిగినవారు. దేశ సేవలో ఆయనకు ఉన్న అనుభవం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు యువతను సరైన దిశలో నడిపించేందుకు దోహదపడతాయని అందరూ అభిప్రాయపడ్డారు.సమాజంలో మాదకద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించి, యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడమే ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం అని కన్వీనర్ సంతోష్ రెడ్డి తెలిపారు.

నాచార పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పిస్తామని సంతోష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్, ఇంటలిజెర్స్ ఫోరం కన్వీనర్ కనకమెడల రాంబాబు, ఆటో వ్యాన్ జేఏసీల కన్వీనర్ గడ్డం శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక జేఏసీ కన్వీనర్ బొడ్డు శివ, అద్వై ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి, ఎస్ ఎస్ ఎస్ యువసేన సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఎంత ఉన్నా మానవాళికి కావలసింది శాంతి సంపద మాత్రమే

## మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్



**హైదరాబాద్ అక్టోబర్ 17 ప్రజాబలం ప్రతినిధి:** కొంపల్లిలో శృంగేరి పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మ విజయ యాత్రలో మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మీ యాత్రను ప్రారంభించారు.దేశ ప్రజానీకంలో ఆధ్యాత్మిక చింతన పెంచేందుకు, ప్రజలకు మనశ్శాంతిని కలిగించాలని మీరు చేస్తున్న ఈ కర్తవ్యం సంపూర్ణంగా నెరవేరాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.సంపద ఎంత ఉన్నా మానవాళికి కావలసింది శాంతి.సంపద మాత్రమే శాంతిని, సుఖాన్ని ఇవ్వలేదని ప్రజలకర్థం అయ్యింది. ప్రపంచ మానవాళికి దిక్సూచి మన భారతదేశం, మన సనాతన ధర్మం.ఈ సనాతన ధర్మం గొప్పతనాన్ని.. సర్వేజనా సుఖినోభవంతు అనే సిద్ధాంతాన్ని మరొకసారి ప్రపంచానికి చాటి చెప్పడం సంతోషం.ఒకనాడు శంకరాచార్యులు ప్రవచించినటువంటి ఆధ్యాత్మిక చింతన మరోసారి గుర్తుచేస్తూ.. ప్రపంచానికి విశ్వగురు స్థానంలో భారతదేశాన్ని ఉంచేందుకు మీరు చేస్తున్న ప్రయత్నానికి ధన్యవాదాలు.

# రాజన్న ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి స్వామి ధర్మ విజయ యాత్రలో భాగంగా ఈ నెల 19వ తేదీ 20వ తేదీలలో వేములవాడ పట్టణానికి విచ్చేయుచున్న సందర్భంగా స్వామికి ఘనంగా స్వాగతం పలకడానికి తగిన ఏర్పాట్లపై సుప్రసిద్ధ దేవాలయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆవరణలోని ఓపెన్ స్లాబ్ లో శుక్రవారం రోజున సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా లోక కళ్యాణార్థం అన్ని వర్గాలను, అన్ని పక్షాలను కలుపుకొని వెళ్లాలనే లక్ష్యంతో ముందుకు వెళు తున్నామన్నారు.

శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి శర్మ జగద్గురు పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు.

నా భూతో నా భవిష్యత్తు అనేలా స్వాగతం పలకాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా స్వాగతం ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు.

ఆకాశమే హద్దుగా ఎవరికి నచ్చిన రీతిలో ఆధ్యాత్మిక చింతనతో ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

వేములవాడ పట్టణంతో పాటు పరిసర మండల ప్రజలు పెద్ద ఎత్తున 19వ తేదీన సాయంత్రం 6 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహం నుండి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు జరిగే భారీ స్వాగత కార్యక్రమానికి హిందూ బంధువులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొనాలని పేర్కొన్నారు.

19,20 వ తేదీలలో జగద్గురు రాక కొరకు రాష్ట్ర ప్రభుత్వ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. వేములవాడ పట్టణంలోని కుల సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలు, ఆధ్యాత్మికవేత్తలు, మహిళా సంఘాలతో శుక్రవారం రోజున చర్చించడం జరిగింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో 150 కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణ చేపడుతున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

100 సంవత్సరాలకు సరిపడేలా ఏర్పాటు చేసేందుకు ఆలయ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.

బ్రాహ్మణోత్సముల కోరిక మేరకు శంకరమఠంలో స్వామివారి అభిషేక కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఈ క్రమంలో శృంగేరి వేములవాడ రాక వారి సూచనలు ఎంతో విలువైనవని తెలిపారు. పీఠాధిపతికి స్వాగతం పలికేందుకు ఉమ్మడి జిల్లా ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని మరొక్కసారి పేర్కొన్నారు. 19వ తేదీన సాయంత్రం 6 గంటలకు వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌకు వద్దకు హిందూ బంధువులందరూ చేరుకొని నా భూతో నా భవిష్యత్తు అనే రీతుల స్వామి వారికి ఘన స్వాగతం పలకాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణంలోని పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ఆధ్యాత్మికవేత్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి మీద దాడిని ఖండించిన

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి ప్రభాకర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాది ఆదేశాల మేరకు భారత దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి మీద దాడిని ఖండిస్తూ శుక్రవారం రోజున ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునురి ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం అర్బన్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి యత్నించిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుడిసె మనోజ్ కుమార్ మాదిగ, సామర్ల ప్రతాప్ మాదిగ, గుడిసె అరుణ్ కుమార్ మాదిగ, మేకల శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్ రావడం గర్వించదగ్గ విషయం

తిరుపతి యువతకు ఉద్యోగాల కల్పన కోసం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, డీసీఎం పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారు . గూగుల్ డేటా సెంటర్ రావడం గర్వించదగ్గ విషయమని తిరుపతి అర్బన్ డివల్పమెంట్ ఆథారిటీ (తుడా ) ఛైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి అన్నారు. లోకేష్ మార్క్ తో గూగుల్ డేటా సెంటర్ రావడం విశేషం . విశాఖలో గూగుల్ సెంటర్ కు చుట్టుప్రక్కల కిలోమీటర్ల మేర అనేక అభివృద్ధి పనులు సాగుతాయి. ఉద్యోగ కల్పన ద్వారా రాష్ట్రానికి 40 వేల కోట్ల పైన ఆదాయం సమకూరే అవకాశం ఉంది . టిసిఎల్ నుంచి యోగానంద కళాశాల వరకు 100 ఫీట్ రోడ్లు వేస్తాం. ఒక రాష్ట్రానికి అనేక సార్లు పీఎం మోదీ విచ్చేస్తున్నరు. ఎన్డీఏ కూటమికి ఎదురు ఉండదు? రాష్ట్ర ప్రజలకు ఆనందాన్ని అందించేది ఎన్డీయే కూటమే. మా ప్రభుత్వంలోనే పట్టుకున్నాం, మేమే కేసు పెట్టాం అని వైసీపీ చేస్తోంది.

# ఎన్నికలకు సిద్ధమైన యువకిశోరం.





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 17 అక్టోబర్ 2025.** ప్రతిష్టాత్మకమైన జూబిలీహిల్స్ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోరుతూ ప్రచార ప్రారంభోత్సవానికి ముందు రాజేంద్రనగర్ నియోజక వర్గానికి చెందిన మణికొండ మునిసిపాలిటీ, జూబిలీహిల్స్ నీయోజక వర్గ షేక్ పేట డివిజన్ కూడలిలో గల కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన తదనంతరము ప్రచార సరళిని మొదలు పెట్టిన భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ రథసారథి పట్లోల్ల కార్తీక్ రెడ్డితో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

### టి ఎస్ జి ఆర్ ఈ ఏ



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజాబలం)** ఖమ్మం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఖమ్మం నగర రెండవ పట్టణ రోటరీ నగర్ పెన్షనర్ల సమావేశము అధ్యక్షులు పి బసవరావు అధ్యక్షతన జరిగిన నగర కౌన్సిల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ సమస్యలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల సబ్ ట్రెజరీ కార్యాలయంలో వెళ్లాలంటే ఎంతో ఇబ్బందికరంగా ఉన్నదని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం లేదా పాత మున్సిపల్ కార్యాలయంలోనికి మార్చాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు పాల్గొన్నారు అనంతరం రోటరీ నగర్ నందు ఖమ్మం నగర రెండవ పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా పి బసవరావు ప్రధాన కార్యదర్శిగా ఉప్పుగండ్ల వెంకటేశ్వరరావు ట్రెజరర్ గా కే భాస్కర్ రెడ్డి. సహాధ్యక్షులుగా వీజీకే మూర్తి ఉపాధ్యక్షులుగా వి మోహన్దాస్ వై జులియమ్మ సహాయ కార్యదర్శిగా జై గురవయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సిహెచ్ సత్యనారాయణ ప్రచార కార్యదర్శిగా దొడ్డ కృష్ణారావు జిల్లా కౌన్సిలర్స్ గా ఎన్ వెంకటపతి రాజు కే వెంకటాచార్యులు బి బుజ్జి బాబులను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది ఎన్నికల అధికారిగా రాయల వెంకటనారాయణ పరిశీలకులుగా ఎస్ పూర్ణచంద్రరావు వ్యవహరించారు ఈ సమావేశంలో సీనియర్ సంఘ నాయకులు సత్యనారాయణ సి బాబురావు జహీరుద్దీన్ వాసిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నేడేతెలంగాణ బిసి బందును విజయవంతం చేద్దాం. 42 శాతం బిసి. రిజర్వేషన్లను రక్షించుకుందాం

### బి ఆర్ ఎస్ మాజీ రైతుబంధు అధ్యక్షులు నాయబ్ గౌడ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 17( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / పార్టీలకతీతంగా బీసీలు మద్దతు ఇవ్వాలి.
మర్పల్లి మండల బి ఆర్ఎస్ పార్టీ మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు నాయబ్ గౌడ్ తెలిపారు
నేడే 18 శనివారం నాడు బిసి. జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ బిసి బందును మర్పల్లి మండల కేంద్రంలో విజయవంతం చేద్దామని మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు నాయబ్ గౌడ్ మర్పల్లి మండల బీసీ వర్గాలను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ వర్గాలకు రాజకీయంగా 42% రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి విఫలమైందని అన్నారు. పార్టీలకతీతంగా 2025. అక్టోబర్ 18వ తేదీ నాడు పెట్టిన తెలంగాణ బంద్, బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని, తద్వారా 42 శాతం బీసీ . రిజర్వేషన్లను రక్షించుకుందామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టులోనే గాక సుప్రీం కోర్టులో కూడా కేసులు వేసి విఫలమైందని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఎవరో ఇచ్చేన బి క్ష కాదని, ఇది మన హక్కు అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందనే నమ్మకం ఉందని, అందుకు ప్రతి బీసీ బిడ్డలం ఈ బందులో పాల్గొందాం, మన రిజర్వేషన్లను సాధించుకుందామని మర్పల్లి మండల బీసీ వర్గానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ రైతు బంధు అధ్యక్షులు నయబ్ గౌడ్, పెద్ద ఎత్తున బీసీ సహోదరులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనితెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 :** నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి, షెట్ పల్లి గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఏ.ఈ.కాంసాని లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిరుపేదలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బేస్ మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని వేలాల గ్రామంలో గల ఇసుక రీచ్ ప్రాంతాన్ని పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఇసుకను తీయాలని, ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణాలకు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ముందుగా ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ ఎన్నికల భేరి మ్రోగింది



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 17 అక్టోబరు 2025** ప్రతిష్టాత్మకమైన జూబిలీహిల్స్ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోరుతూ అధిష్టానం భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ రథసారథి పట్లోల్ల కార్తీక్ రెడ్డికి బూత్ నంబర్ 24 నుండి 30 వరకూ బాధ్యతలని అప్పచేప్పడం జరిగినది. అందులో భాగంగా బూత్ నంబర్ 29 కి చెందిన అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన స్థానిక నాయకులు రాములు, వెంకటేశ్ లతో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, శ్రీనివాస్, వెంకటేశ్ తది తరులు పాల్గొన్నారు.



## కార్యకర్తల అభిప్రాయం మేరకే జిల్లా డిసిసి ఎంపిక

### ఏఐసిసి పరిశీలకురాలు జరిత వెల్లడి

### ఈనెల 18న దరఖాస్తులకు చివరి తేదీ

### ప్రజల నుంచి వచ్చే నాయకునికే అవకాశం కల్పిస్తాం



కార్యక్రమానికి హాజరైన పార్టీ కార్యకర్తలు,నాయకులు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే, సంగారెడ్డి జిల్లా డిసిసి,పదవి కోసం ఎంపిక చేస్తామని, ప్రజల నుంచి వచ్చే నాయకునికే అవకాశం కల్పిస్తామని, ఏఐసిసి పరిశీలకురాలు అబ్జర్వర్ జరిత,అన్నారు, ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ, డిసిసి అధ్యక్ష పదవికి, దరఖాస్తు చేయొచ్చని తెలిపారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎంపికలో భాగంగా, సంఘటన్ సృజన్ అభియాన్, కార్యక్రమాన్ని గురువారం జోగిపేట, పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, డిసిసి అధ్యక్ష ఎన్నికకు సంబంధించి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో, పేస్టు పేస్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలు 50 ఏళ్ల లోపు వారికి, 50% రిజర్వేషన్ వర్తిస్తుందని ఆమే తెలిపారు, ఏఐసిసికి, జిల్లా డిసిసి అధ్యక్ష ఎంపిక కోసం, ఆరు పేర్లు పంపిస్తామని, రాహుల్ గాంధీ,మల్లికార్జున కార్గే, డిసిసి ఎంపిక చేసి పంపుతారు అన్నారు, వచ్చేనెల నవంబర్ మొదటి వారంలో, జిల్లా అధ్యక్ష పేరును ప్రకటిస్తామన్నారు, ఈనెల18,వ తేదీ సాయంత్రంలోగా, డిసిసి అధ్యక్ష పదవి కోసం, అప్లికేషన్ చేసుకోవచ్చని, అదేరోజు అభిప్రాయ ఇంటర్వ్యూ ఉంటుందన్నారు, 50, ఏళ్లలోపు ఉన్నవారే అధ్యక్ష పదవికి అర్హులన్నారు, జిల్లా అధ్యక్ష పదవి ఎన్నిక తర్వాత, మండల స్థాయి, గ్రామస్థాయి, కాంగ్రెస్ కమిటీలు, ఏర్పాటు చేస్తామన్నారు, జూకల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు, డిసిసి అధ్యక్ష పదవి, కట్టబెడతామన్నారు, పదవి ప్రాముఖ్యతను అర్థం చేసుకొని, చురుకుగా పాల్గొనాలి అన్నారు, పార్టీ యువ కార్యకర్తలు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు, సంగమేశ్వర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్యా, మార్క్ పేడ్ డైరెక్టర్, జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్,మక్త, జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బి, శివరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్, గూడెం మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు, ఎన్,సురేధర్ గౌడ్, రంగ సురేష్, ఆకుల చిట్టిబాబు, డాకూరి శివశంకర్, శరత్ బాబు, లక్ష్మణ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....




సంఘటన్ సృజన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకురాలు జరిత

# రికార్డ్ స్థాయి మెజార్టీ తో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

## మేకల మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్

### జూబ్లీహిల్స్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ నాయకులు

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజాబలం)** నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయి మెజారిటీతో గెలవడం







ఖాయమని ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ ర్యాలీలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఖమ్మం నుండి దాదాపు పది వాహనాలలో తరలి వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహా సభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నేటి నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన అభిమానులు ఓటర్లను, అశేష జనవాహిని ని చూస్తే గెలుపు ఇప్పుడే వచ్చినట్లుగా ఉన్నదని, వారి నాన్నగారైన శ్రీశైలం ఈ ప్రాంతంలో వ్యాపార పరంగానే కాకుండా ప్రజలందరితో మమేకమై వారి సాధక బాధలలో పాలుపంచుకొని మంచి సంబంధాలు కలిగి ఉండడం, అంతేకాకుండా నవ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల హృదయాలలో నుంచి పోయిన నవీన్ యాదవ్ గెలుపు ఎవరు ఆపలేరని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు వాగ్దానాలు ఇచ్చి మోసం చేసిందని, ఇన్నాళ్లు లేని కపట నాటకంతో బీసీ రిజర్వేషన్లు చేయాలని బీసీలకు హక్కు కల్పించాలని మోసపు మాటలతో అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. 10 సంవత్సరాల పాటు పరిపాలించిన బి ఆర్ఎస్ వారికి బీసీ రిజర్వేషన్లు గుర్తుకు రాలేదని, గత ప్రభుత్వం చేసిన మోసాలు, మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను నిలువునా దోచేసిన చరిత్ర బిఅర్ఎస్ కు ఉన్నదని, మళ్లీ వాళ్లు ఎలా ఓట్లు అడుగుతారని ఆరోపించారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హయాంలో మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ముఖ్యంగా 200 యూనిట్లు లోపు ఉన్నవారికి ఫ్రీ కరెంట్ పథకం, మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు సౌకర్యం, ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కుటుంబాలకు రేషన్ కార్డులు మరియు నిరుపేదలైన లబ్ధిదారులకు రాజకీయాలు వర్గాలు అనే తేడా లేకుండా ఇండ్లకు ఐదు లక్షల రూపాయలను కూడా నేరుగా వారి ఖాతాలోకి జమ అయ్యేటట్లుగా, అవినీతికి ఆస్కారం లేకుండా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతం అని మరొకసారి రుజువైందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోపుచ్చకాయల కృష్ణ, మల్లె బోయిన శ్రీనివాస్, దేగల ఉపేందర్, జోనబోయిన పాపయ్య పుట్ట ఉపేందర్, చింతల పెద్ద వెంకయ్య, మేకల లక్ష్మీనారాయణ సత్తి వెంకన్న మంద నాగేశ్వరావు దేగల రాజు వెంకటరెడ్డి శివ సత్తి వీరబాబు మరియు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్తు సీఎండి కు వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజాబలం)** ఖమ్మం ఖాళీలను భర్తీ చేయాలి అర్హత కలిగిన వారందరికీ వెంటనే ప్రమోషన్ ఇవ్వాలి కార్మిక ఉద్యోగ పీసు రేటు బిల్ కలెక్టర్లు ఎస్ పి ఎం.స్టోర్ ఆర్టిజన్ అన్ మేన్ కార్మికుల గూర్చి వినతి పత్రం ఇచ్చి చర్చించడం జరిగింది అనేక స్థానిక సమస్యలు సిఎండి దృష్టికి తీసుకురావడం జరిగినది ఈ సమస్యలను పరిష్కరిస్తామని సీఎండి హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



## బీసీ బంద్ ను విజయవంతం చేయాలి

### జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం త్రిమూర్తి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 17 :** రేపు చేపట్టిన బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం త్రిమూర్తి కోరారు. శుక్రవారం ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అలాగే అన్ని వ్యాపార సంస్థలు,విద్య సంస్థలు,బందుకు సహకరించాలని కోరినాడు.బీసీ సంఘం ల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనీ బీసీ ల ఐక్యత చాటాలని అన్నారు.

# దాడి చేసినవారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ

### కాంగ్రెస్ కార్యకర్త తోళ్ల రాకేష్ పై దాడి జరిగినా పట్టించుకోని ముగ్గురు మంత్రులు..?

### పోలీసుల ఎదుటే దాడి ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీస్ యంత్రాంగం

### దాడి చేసిన వారు దాడికి గురైన వ్యక్తి ని స్టేషన్లోని ఒకే సెల్ లో వేయడంపై పలు అనుమానాలు

### ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ తూరిగంటి అంజయ్య మాదిగ




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్17 (ప్రజాబలం)** ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు తోళ్ల రాకేష్ మాదిగ పై హత్య చేసేందుకు మూకుమ్మడి దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ హత్యాయత్నం కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ డిమాండ్ చేశారు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తురుగంటి అంజయ్య మాదిగ లతో కలిసి మాదిగ మాట్లాడుతూ అక్టోబర్ 12న ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఓటు చోరీ కార్యక్రమంలో భాగంగా వీడియోస్ కాలనీలో ర్యాలీలో ఉన్న తోళ్ళ రాకేష్ పై డోర్నకల్ కు చెందిన రౌడీ షీటర్లు కొంతమంది కారులో వచ్చి ఒకేసారి రాకేష్ పై మూకుమ్మడిగా హత్య చేసేందుకు దాడి చేశారని పేర్కొన్నారు దాడి చేసే సమయంలో పోలీస్ వారు వచ్చి స్టేషన్ కు తీసుకువెళ్లారని పేర్కొన్నారు పోలీస్ స్టేషన్లో దాడి చేసిన వారు దాడికి గురైన వ్యక్తి అందరినీ ఒకే సెల్ లో వేయడం పలుఅనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు పోలీస్ స్టేషన్ సెల్ లో ఉన్నప్పుడు చంపుతామని బెదిరించారని తోళ్ల రాకేష్ ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడై ఉన్న రాకేష్ పై దాడి జరిగితే జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులలో ఎవరు స్పందించకపోవడం బాధాకరమన్నారు కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు ఎవరూ పరామర్శించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. తోళ్ల రాకేష్ కేవలం మాదిగ కులానికి చెందిన వ్యక్తి కాబట్టే అతనిని కాంగ్రెస్ మంత్రులు కాంగ్రెస్ నాయకులు పట్టించుకోలేదని విమర్శించారు. తోళ్ళ రాకేష్ పై గతంలో ఎటువంటి గొడవలు కానీ కేసులు కానీ లేవని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు కాంగ్రెస్ మంత్రులు వెంటనే స్పందించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దాడి చేసిన వారు ఖమ్మం నగరంలో దర్జాగా తిరుగుతున్న పట్టించుకోవడంలేదని వారిని వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల రాకేష్ దాడి విషయాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గాజుల నరసింహారావు నగర అధ్యక్షులు తూరిగంటి రాము నాయకులు బాకీ శ్రీను చాగంటి నరసింహారావు సూరంపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఏరుగట్ల డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేయండి

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నేతలు

### ఫిర్యాదుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్

### బాధితులకు న్యాయం చేస్తానని హామీ.



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్17 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ నాయకులు గళమెత్తారు శుక్రవారం ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి జాయింట్ కలెక్టర్ పీ. శ్రీనివాస రెడ్డికి ఫిర్యాదు చేశారు బీజేపీ బృందం విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించి బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్రూమ్స్ కోసం ఎవరైతే తమ స్థలాలను ఇచ్చారో ఆ 15 మందికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ డబుల్ బెడ్రూమ్స్ కేటాయిస్తామని తెలిపారు. మిగిలిన ఇళ్లు కూడా కేవలం అర్హులైన లబ్ధిదారులకే అందజేస్తామని స్పష్టం చేశారు అంతేకాకుండా జిల్లాలో ఎక్కడైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు తేలితే వాటిని వెంటనే రద్దుచేసి అర్హులకు కేటాయిస్తామని కలెక్టర్ బీజేపీ బృందానికి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఏరుగట్ల గ్రామస్తులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కూడా జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు కలెక్టర్‌ను ప్రత్యేకంగా కోరారు ఇదే విషయంపై బీజేపీ నాయకులు జాతీయ స్థాయిలో కూడా ఫిర్యాదు చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచంద్ర రావుకి జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ శ్రీ హుస్సేన్ నాయక్కి ఫిర్యాదు అందించగా వారు ఇరువురు సానుకూలంగా స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు విజయరాజ్, మండల అధ్యక్షుడు బుర్ర నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరిణి వీరంరాజు, సుదర్శన్ మిశ్రా, మట్టా ప్రసాద్, పడిగల మధుసూదన్, పర్సా రాంబాబు, ఏరుగట్ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## నేటి సమ్మెకు సంపూర్ణ మద్దతు

### అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తోగరు రాజు

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 17 :** బీసీలు తమకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇచ్చిన సమ్మెకు అంబేద్కర్ యువజన సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందని ఆ సంఘం పట్టణ అధ్యక్షులు తోగరు రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం చేసే వాటికి తాము ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తామన్నారు. ప్రజల న్యాయమైన సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటాల్లో ముందుంటుదన్నారు.కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ఎస్ రాజకీయ కోణంలో కాకుండా బీసీల వెనకబాటు కోణంలో ఆలోచించాలన్నారు.కోర్ట్ లు కూడ 50 శాతం సీలింగ్ ఎత్తివేయాలని కోరారు.ఇప్పటికైనా సరియైన నిర్ణయం తీసుకోక పోతే బీసీలంతా ఐక్యంగా కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.



## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య,

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** అందోల్ మండలం చింతకుంట గ్రామ సమీపంలోని,చాముండేశ్వరి వద్ద గల మంజీరా నది బ్రిడ్జిపై నుంచి, రోళ్లపాడు, గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి జగన్, తండ్రి మందలించడంతో, ఇంటి నుంచి బయలుదేరిన జగన్, గురువారం సాయంత్రం, మంజీరా నది బ్రిడ్జి పైనుంచి దూకి నట్లు సమాచారం, ప్రవాహం తక్కువగా ఉన్నప్పటికీ ఈరోజు అంటే శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు, గజ ఈతగాళ్లు, రిస్క్యూటీమ్ ఎంత వెతికినా అతని ఆచూకీ లభించలేదు, ఆత్మహత్యకు గల కారణాలు, ఇంకా తెలియాల్సి ఉంది....

# జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 : జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కుడి. సి.ఎం.ఎస్. -ఆదిలాబాద్ మేనేజర్ ప్రమోద్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి డివిజనల్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, ప్రాథమిక సహకార సంఘాల కార్యదర్శులతో వరి ధాన్యం కొనుగోలు పై సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025 -26 సంబంధించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు జరుగుతుందని,3 లక్షల 58 వేల 970 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని,2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయకూడదని, కొనుగోలు ప్రక్రియకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు,తేమ శాతం యంత్రాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం,దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిల్వ చేయాలని, కొనుగోలు సమయంలో ఎప్పటికప్పుడు ధాన్యం,రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని,రిజిస్టర్ సక్రమంగా నిర్వహిస్తూ రైతుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, మౌలిక వసతులు కల్పించాలని, తాత్కాలిక మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తమ సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి కొనుగోలుకు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే గన్ని సంచులు రైతులకు అందించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. సరిహద్దుల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదని, నకిలీ ట్రక్ షీట్లు జారీ చేసే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం ధాన్యం నిల్వ చేసే గన్ని సంచులను ఎర్ర దారంతో కుట్టి "%ా%" అక్షరాన్ని సంచిపై రాయాలని, దొడ్డు రకం దాన్యం సంచులను ఆకుపచ్చదారం తో కుట్టాలని తెలిపారు. జిల్లాలో 301 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో భాగంగా తేమశాతం యంత్రాలు, టార్పాలిన్లు, త్రాగునీరు,నీడ తదితర విషయాలకు సంబంధించి పి.సి.ఎస్.ఎ.పి. యాప్,గన్ని సంచుల నిర్వహణ కోసం మేనేజ్మెంట్ యాప్,పట్టాదారు, బ్యాంకు పాస్ పుస్తకాలు,ఆధార్, మొబైల్ నెంబర్ నిర్వహణపై ఓ.పి.ఎం.ఎస్. యాప్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం వరి ధాన్యం కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని,సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, జిల్లాలో టాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, డిసిఎంఎస్,ఐకెపిల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులతో హార్వెస్టర్ వాహనాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేయబడిన రైతుల పంట సాగు డాటా ప్రకారం మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, హార్వెస్టర్ వినియోగం సమయంలో ఆర్ పి ఎం 18-20 ఉండేలా పర్యవేక్షించాలని, ఇలా నిర్దేశిత వేగంతో వినియోగించినట్లయితే తాలు పోయి నాణ్యమైన ధాన్యం వస్తుందని తెలిపారు. హార్వెస్టర్ వాహన వినియోగ సమయంలో నిబంధనలను పాటించాలని, కోతకు వచ్చిన తర్వాత మాత్రమే పంట కోయాలని, బ్లోయర్ యాక్టివ్ మోడ్ లో ఉండాలని తెలిపారు. అనంతరం వానాకాలం కొనుగోలుపై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, డి.పి.ఎం.లు సారయ్య, స్వర్ణలత,ఎ.పి.డి. అంజయ్య,జిల్లా సమాఖ్య ప్రతినిధులతో కలిసి ఎ.పి. ఎం.లు,సి.సి.లు, వి.ఓ.లు,వి.ఓ. ఎ.లతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరి ధాన్యాన్ని సేకరించాలని, మద్దతు ధరతో సన్న రకం,దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో 147 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియలో రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్లను ఉపయోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని,వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బీసీ బంద్ కు మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 : రేపు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బీసీ బంద్ కు మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు గా శుక్రవారం రోజు మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు జరిగే తెలంగాణ బంద్ కు మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూముల నరేష్,బ్లాక్ అధ్యక్షులు పూదరి తిరుపతి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒడ్డే రాజమౌళి, ఓబీసీ పట్టణ అధ్యక్షులు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామి కృషితో ముంపు బాధితులకు న్యాయం



ప్రజాబలం చెన్నూర్ నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 17: మంత్రి వివేక్ వెంకటస్వామి కృషితో ముంపు బాధితులకు న్యాయం

కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్ కారణంగా నష్టపోయిన రైతులు,గ్రామాల కోసం సంవత్సరాలుగా పోరాడిన చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే,ప్రస్తుత కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ వివేక్ వెంకట స్వామి మరోసారి తన హామీని నిలబెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండలానికి చెందిన రైతులకు 10 కోట్ల రూపాయలు పరిహారం మంజూరు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ముంపు బాధితులకు నిజమైన న్యాయం చేసింది. డిసెంబర్ 18 తర్వాత మొదటి విడత పరిహారం రైతుల ఖాతాల్లో జమ కానుంది. బ్యాక్‌వాటర్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు తాను కృషి చేస్తానని మంత్రి వివేక్ వెంకట స్వామి స్పష్టం చేశారు.

# లెదర్ ఇండస్ట్రీస్ పార్కులను వెంటనే పునరుత్పాదించాలి

## రేపటి బీసీ తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు.

## మాదిగ హక్కుల దండోరా



హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 17 శుక్రవారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలో మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రతిపాదికన లెదర్ పార్కులను పునరుత్పాదించి అందుబాటులోకి తీసుకురావాలి. సుమారు 11 సంవత్సరాల కిందట చర్మకారుల, దళితుల అభివృద్ధి కోసం లెదర్ పార్కులను ఏర్పాటు చేయడానికి అప్పుడున్న ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయి,తద్వారా లెదర్ పార్కుల నిర్మాణం కోసం ఉమ్మడి పది జిల్లాలలో స్థలాలు కేటాయించబడ్డాయి కానీ అవి తెరుచుకోవడానికి మాత్రం ముహూర్తాలు ఖరారు కాలేదు,ఇంకా కొన్ని నిర్మాణం జరగలేదు. ఇందులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాల కారణంగా ఒకరి మీద ఒకరు సాకులు చెప్పి తప్పించుకున్నారు తప్ప లెదర్ పార్కులో ఏర్పాటు కోసం ముందడుగు వేయడం లేదు పాలకులకు కావాల్సింది కమిషన్లు తప్ప తెలంగాణ ప్రాంత అభివృద్ధి కాదు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. వేరే రాష్ట్రాల నుండి దేశాల నుండి దిగుమతి తీసుకుంటే ఒక రేటు మాట్లాడుకుని తద్వారా పాలకులు లబ్ధి పొందే అవకాశాలు ఉంటాయి కానీ దాని ఉత్పత్తి మన రాష్ట్రంలో మన దేశంలో జరిగితే దిగుమతి చేసుకోవడానికి అవకాశం ఉండదు వాళ్లకు కమిషన్లు రావు. దళితులు డెవలప్ అయితే వాళ్లకు సమస్యలు ఉండవు పాలకుల దగ్గరికి రారు, వాళ్ళు చెప్పినట్టు వినరు కాబట్టి ఈ సమస్యలు పరిష్కారం చేయరు దీనికి మూలం ఎక్కడ ఉందని మీరంతా ఆలోచన చేయాలి ద్రోహులు ఎవరో గుర్తించాలని మీ అందరికీ తెలియజేచేస్తున్నాము. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వాటా కింద 20% నిధులు కేటాయించి వెంటనే ఓపెన్ చేయలి. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధం చేయాలని డిమాండ్ చేస్తున్నాము అందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మేము కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాము ఇప్పటికే చాలా చోట్ల లెదర్ పార్క్ కోసం కేటాయించిన స్థలాలు దోపిడీదారులతో కబ్జాకు గురవుతున్నాయి కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వీటిని పునరుత్పాదించాలి. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లలో,ఏటీసీ సెంటర్లో, ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో లెదర్ టెక్నాలజీ ఒక కోర్సుగా ప్రవేశపెట్టి ఆధునిక శిక్షణ కోసం ప్రభుత్వం సహకరించి, ప్రోత్సాహాన్ని అందించాలి. లెదర్ పార్కులలో చర్మకారులకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలి. అదేవిధంగా ఈ లెదర్ పార్కుల విషయమై రాష్ట్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ మంత్రులను కలిసి చర్చిస్తామని అయినప్పటికీ పరిష్కారం లభించకపోతే తర్వాత ఆ పోరాట భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వడ్డెపల్లి శ్రీనివాస్ ,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రేణికుంట్ల కుమార్, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ , ఇల్లంతాకుంట ఎం హెచ్ డి అధ్యక్షులు రేణికుంట్ల జాన్, ఇల్లంతకుంట అధ్యక్షులు స్వామి దాసు, చర్మకార సంఘం అధ్యక్షులు మోతే స్వామి,ఉపాధ్యక్షులు మారేపల్లి పోశెట్టి,కార్యదర్శి శనిగరపు సంపత్,వంతడుపుల కొమరయ్య
శనిగారపు శ్రీనివాస్, సముద్రాల రవి, ఎం లక్ష్మణ్ దాసరి రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్ఆర్థిక సాయం



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 17 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా :మర్పల్లి,మండల పరిధిలోని జంషీద్ పూర్,గ్రామంలో బోయిని నర్సింలు, (80)ఈరోజు శుక్రవారం ఉదయం ఆకస్మిక మృతి చెందినాడు. ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్, వారి కుటుంబాన్ని ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి అంత్యక్రియలకు 5,వేల రూపాయలు, నగదు ఆర్థిక సాయం అందించారు, వారి అంతక్రియల్లో మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ నసీరోద్దీన్, జంషీద్ పూర్, గ్రామ స్థానిక నాయకులు మాజీ ఉప సర్పంచ్ గొల్ల చంద్రయ్య, గొల్ల ప్రభు,గొల్లసుభాష్, బోయిని గోపాల్, బోయిని మల్లేశం, బోయిని నారాయణ, గొల్ల దత్తు, గొల్ల ప్రవీన్, గొల్ల కిష్టయ్య ,పెద్ద గొల్ల నరేష్, మ్యాతరి నర్సింలు మరియు వివిధ గ్రామాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# దేశంలో ప్రజాస్వామ్యం బలహీనపడుతోంది

## చింతామోహన్, మాజీ కేంద్రమంత్రి

తిరుపతి కర్నూలులో మోడీ సభకు 15కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేశారని మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ ఆరోపించారు. ప్రపంచ దేశాల్లో అభివృద్ధిలో భారతదేశం 4వస్థానంలోకి వెళుతుందని చెప్పడం హాస్యాస్పదం. దేశంలో ప్రజాస్వామ్యం బలహీనపడుతోంది. జిఎస్టి తగ్గింపు అంటూ ఎన్డీయే కూటమి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం హాస్యాస్పదం. సూపర్ జిఎస్టి తగ్గింపుతో సామాన్య ప్రజలకు ఏమైనా ఉపయోగం ఉందా..? కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశం అభివృద్ధి చెందిందని అన్నారు. మన్మోహన్ సింగ్ లాంటి వ్యక్తుల ఆర్థిక సంస్కరణలతో గతంలో దేశంలో పెనుమార్పులు వచ్చాయి. బిజెపి ప్రభుత్వంలో దేశంలో రెండు భారీ కుంభకోణాలు జరిగాయి. కుంభకోణాలపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నోరు తెరవడం లేదని అన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com